# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, సంపుటి : 01, సంచిక : 203, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 03 - అక్టోబర్ - 2024


# 2025 నాటికి బందర్ పోర్టును పూర్తి చేస్తాం



ఏపీ సీఎం చంద్రబాబు

బందరు పోర్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

పోర్టు నిర్మాణానికి అవసరమైన భూమిని అందిస్తామన్న సీఎం

తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడుతుంది

అమరావతి: 2025 నాటికి బందర్ పోర్టు పనులను పూర్తి చేస్తామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రూ. 3,669 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ పోర్టు పనులు... వైసీపీ ప్రభుత్వంలో వేగం లేకపోవడంతో 24 శాతం మాత్రమే పూర్తయ్యాయన్నారు. బందరు పోర్టు పనులను ఈరోజు పరిశీలించిన సీఎం...

పనుల పురోగతిపై పోర్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... పోర్టు నిర్మాణానికి అవసరమున్న మరో 38.32 ఎకరాల భూమిని అందిస్తామన్నారు. పోర్టు పనులు పూర్తైతే మొదట నాలుగు బెర్తులు ఏర్పాటు అవుతాయని, మాస్టర్ ప్లాన్ ప్రకారం 16 బెర్తుల దాకా ఏర్పాటు చేయవచ్చునన్నారు. పోర్టు పూర్తైతే మచిలీపట్నం అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని, రాజధాని అమరావతికి కూడా ఈ పోర్టు దగ్గరగా ఉంటుందన్నారు. అవసరమైన రోడ్లు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ స్ట్రీమ్ లైన్, నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. కంటైనర్ పోర్టు కింద ఇంటిగ్రేడ్ చేస్తే తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు కోసం ఏళ్లకొద్దీ ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ప్రాధాన్యతను గుర్తించి తాను పోర్టు పనులను ప్రారంభిస్తే తర్వాత వచ్చిన పాలకులు విధానాలు మార్చి నిర్లక్ష్యం చేశారన్నారు. తాను కూడా మార్చితే విధ్వంసం చేసినట్లు అవుతుందని... పనులను యథాతథంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తెస్తామని, బీపీసీఎల్ ఏర్పాటు పైనా త్వరలో క్లారిటీ వస్తుందన్నారు. పోలీస్ ల్యాండ్ లో కట్టిన వైసీపీ కార్యాలయంపై సమాచారం సేకరించి యాక్షన్ తీసుకుంటామని సీఎం అన్నారు.

## హైడ్రా, మూసీ ప్రాజెక్టులపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన




- వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలని చెప్పారు.
- బీఆర్ఎస్ నేతలు వారు తీసుకున్న నిర్ణయాలను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.
- "బీఆర్ఎస్ హయంలోనే ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తేల్చాలని చెప్పారు.

హైదరాబాద్: హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ కోసం చేపడుతున్న మార్కింగ్ ప్రక్రియపై బాధితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న

## మోడీ కలల ప్రాజెక్ట్ "బుల్లెట్ రైలు"కు.. జపాన్ అడ్డంకి!




- అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి జపాన్,
- 2027లో ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- మొత్తం బడ్జెట్ రూ.1.08 లక్షల కోట్లు కాగా అందులో ఇప్పటికే రూ.60,372 కోట్లు ఖర్చు

ఢిల్లీ:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలల ప్రాజెక్టుకు చిక్కులు తప్పేలా కనిపిస్తున్నాయి. ముంబై అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి

## కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది.




11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాప్‌లకు లాటరీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ప్రీమియర్ షాపులకు ఫీజును రూ.1 కోటిగా నిశాంత్ కుమార్ నిర్ధారించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదలైందని చెప్పారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ వివరాలు ప్రకటించారు. నేటి (మంగళవారం) నుంచి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు

## రూ.2.80 కోట్ల విలువ చేసే గంజాయి దగ్ధం



ఖమ్మం : గంజాయి కట్టడికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎక్కడి కక్కడ తనిఖీలు చేస్తూ గంజాయిని సీజ్ చేస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో భారీగా గంజాయిని ఎక్సైజ్ అధికారులు దగ్ధం చేశారు. వివరాల్లోకెళ్తే .. జిల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దగ్ధం చేశారు. ఎవరైనా గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత గంజాయి వంటి అన్ని రకాల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు, భక్తులకు పండగే పండగ




ఈనెల మూడో తేదీ నుండి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా

తిరుమలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేశారు.

తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ నెయ్యి వివాదం చెలరేగిన సమయంలో

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది




- అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.
- అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు.
- ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు.
- కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా అన్నారని, కానీ నెరవేర్చలేదని చెప్పారు.

ఢిల్లీ: కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.

## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం




కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు.

ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తుండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు.

మిగతా..2లో

## 'ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కోసం కాదు'..

- లడ్డూ వ్యవహారంపై మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- నెయ్యి తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదంటోన్న వైసీపీ నాయకుల వాదనలు
- నెయ్యి కల్తీపై అందిన ల్యాబొరేటరీ నివేదికల్లో పొందుపరిచిన తేదీల్లో కొంత గందరగోళం ఉందని జడ్జీలు

అమరావతి: తిరుమల లడ్డూ వ్యవహారంపై మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కేవలం లడ్డూ కల్తీ కోసం కాదని..

**శాశ్వత పరిష్కారం కోసం అని వెల్లడించారు.**




ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా లడ్డూ తయారీ కోసం వినియోగించే నెయ్యి తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదంటోన్న వైసీపీ నాయకుల వాదనలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో తిరుమలకు చేరుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో ఈ వివాదంపై స్పందించారు. తిరుమల లడ్డూ వివాదంలో ఉన్న సమాచారాన్ని మాత్రమే

## ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్




త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని

రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియ

## త్వరలో ఏపీ వ్యాప్తంగా కూల్చివేతలు..

- సీఎం పర్యటన కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
- రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.
- రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.



రేపు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు మచిలీపట్నం వస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నేషనల్ లా కాలేజీ, డంపింగ్ యార్డ్, టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. సీఎం పర్యటన కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అమృత్ పథకానికి మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించకపోవడంతో మంచినీటి కుళాయి కనెక్షన్లు నిలిచిపోయాయని మంత్రి ఆరోపించారు. త్వరలోనే రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛ భారత్ కింద కేంద్రం 2290 కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

## శాశ్వతంగా ఇంటి వద్దకే పెన్షన్ డబ్బులు



కూటమి ప్రభుత్వం కూడా ఇంటింటికి పింఛన్ల పంపిణీ

జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేశారంటూ ఫైర్ అయ్యారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని గుర్తు చేశారు.

అమరావతి: కర్నూలు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేశారంటూ



ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం కూడా ఇంటింటికి పింఛన్ల పంపిణీనిర కార్యక్రమాన్ని శాశ్వతంగా కొనసాగిస్తుందని

మిగతా..2లో

# 'ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కోసం కాదు'..

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు తెలిపారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎక్కడా చెప్పలేదని పవన్ కళ్యాణ్ తెలిపారు. విచారణ జరుగుతున్న సమయంలో తమకు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే న్యాయమూర్తులు అలా చెప్పి ఉంటారని తాను అనుకుంటున్నట్లు వివరించారు. నెయ్యి కల్తీపై అందిన ల్యాబొరేటరీ నివేదికల్లో పొందుపరిచిన తేదీల్లో కొంత గందరగోళం ఉందని జడ్జీలు చెప్పారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వాటిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ఒక్క ప్రసాదం విషయంలోనే కాకుండా గత అయిదు సంవత్సరాల్లో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయో వాటన్నింటిపైనా తాము ముందుకే వెళ్తామన్నారు. ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కల్తీ విషయంలో మాత్రమే కాదని, కొన్నేళ్లుగా 219 ఆలయాలను ధ్వంసం చేశారు. దాని శాశ్వత పరిష్కారం కోసమే ఈ దీక్ష చేపట్టినట్లు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇవాళ (మంగళవారం) ప్రకటించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు.

### 5 నెలల్లో పూర్తి

6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ (సివిల్)–3580, కానిస్టేబుల్ –2520 పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ వాయిదా పడింది. కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని, తద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ వంద మంది హోంగార్డులను తదుపరి దశకు అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియను గత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా నిలిపివేసింది.

# కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

మొదటి పేజి తరువాయి

పల్వల్: కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్వల్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. 'ఒక సామాన్య కార్యకర్తగా చాలాకాలంగా హర్యానా రాజకీయాలను ఆమూలాగ్రంగా నేను గమనించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ. అయితే ఇది ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తిండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు.

### మాజీ డిప్యూటీ సీఎం కాన్వాయ్‌పై దాడి

కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడిందని, జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదని, అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదని, కేవలం సొంత కుటుంబం కోసమే పనిచేసిందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే కలలు కంటోందని అన్నారు. కులతత్వాన్ని ప్రచారం చేస్తూ దేశభక్తిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. దేశభక్తుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటోందని ఆరోపించారు. హర్యానా ప్రజలు సమైక్యంగా నిలిచి అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు. దేశాన్ని ప్రేమించే వారంతా ఐక్యంగా ఉంటామని హర్యానా ప్రజలు ప్రతిన పూనాలన్నారు.

# హైడ్రా, మూసీ ప్రాజెక్టులపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

మంత్రి శ్రీధర్ బాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. శుభ్రమైన నీరు. వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు వారు తీసుకున్న నిర్ణయాలను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2017లో బీఆర్ఎస్ హయాంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యిందని ఆయన ప్రస్తావించారు. కాలుష్య నివారణకు, రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని 2017 కార్పొరేషన్ ఏర్పాటు చేశారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. "బీఆర్ఎస్ హయంలోనే ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తేల్చాలని చెప్పారు. బఫర్ జోన్ బౌండరీలు నిర్ధారణ చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్నవారిని పంపించాలని తీర్మానించారు. 2020లో కేటీఆర్ మంత్రిగా ఉండగా బఫర్ జోన్ నిర్ధారించి ఇళ్లు కూల్చాలని నిర్ణయించారు. 2021లో మరో మీటింగ్ పెట్టి అక్రమ కట్టడాలు కూల్చాలని ఆదేశించారు. 2022లో మరో మీటింగ్ పెట్టి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని చెప్పారు" అని పేర్కొన్నారు. "మూసీకి రెండు వైపులా 55 మీటర్లు రోడ్లు వేయాలని, 50 మీటర్లు బఫర్ జోన్‌గా గుర్తించాలని 2016లోనే జీవో 7 తీసుకొచ్చారు. యుద్ద ప్రాతిపదికన ఇళ్లు కూల్చాలని చెప్పారు. లక్షా 50 వేల క్యూసెక్కుల కంటే ఒక్క క్యూసెక్కు ఎక్కువ వచ్చినా ప్రాణ నష్టం జరుగుతుందని 2019లో ఓ సర్వే తేల్చింది. ఆనాడు మీరు ఆలోచన చేస్తే మంచిది. ఈ రోజు మేము మంచి నీరు, గాలి ఇవ్వాలనుకోవడం తప్పా?. మంచి ఆలోచనతో పని చేపడుతున్నాం. సమస్యను జఠిలం చేసేలా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం, మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల విషయంలో ఆనాడు మీరు ఎందుకు కనికరం చూపలేదు. అధికారం పోయి ఏం చేయాలో తోచక బురద చల్లుతున్నారు. కింది స్థాయి అధికారులు పొరపాట్లు చేస్తే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం మాకు లేదు" అని మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు.

# త్వరలో ఏపీ వ్యాప్తంగా కూల్చివేతలు..

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో రూ.2290 కోట్లను కేంద్రం విడుదల చేయలేదని విమర్శించారు.

ప్రశాంతంగా ముగిసిన చివరి విడత పోలింగ్.. భారీగా ఓటింగ్ నమోదు

వర్షపు నీటి కాల్వల ఆక్రమణల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. బుడ మేరు ఆక్రమణల వల్ల విజయవాడ కు భారీ వరద వచ్చిందని మంత్రి అన్నారు. ఆపరేషన్ బుడ మేరు మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడతామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కాలువలు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీ వారైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపించి అక్రమ నిర్మాణాల కూల్చివేస్తామని హామీ ఇచ్చారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా టిడ్కో ఇళ్ల వంటి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపించి వారిని సంతోష పెట్టిన తర్వాతనే ముందుకెళ్తామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు విమర్శలకు అవకాశం ఇవ్వకుండా ముందుకెళతామని స్పష్టం చేశారు.

# 14 రాష్ట్రాలకు వరద సాయంగా రూ.5,858 కోట్లు విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ: వరద ప్రభావిత 14 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయక నిధులను మంగళవారంనాడు విడుదల చేసింది. రూ.5,858 కోట్లను విడుదల చేసినట్టు కేంద్ర హోం శాఖ అధికార ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర విపత్తు సహాయనిధి కి కేంద్ర వాటాగా జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి ఈ నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది.

### తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఏపీకి రూ.1,036 కోట్లు

తెలంగాణ రాష్ట్రానికి వరద సహాయ నిధిగా రూ.416.80 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లను కేంద్రం విడుదల చేసింది. మహారాష్ట్రకు రూ.1,491 కోట్లు, అసోంకు రూ.716 కోట్లు, బీహార్‌కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు రూ.189.20 కోట్లు, కేరళకు రూ.145.60 కోట్లు, మణిపూర్‌కు రూ.50 కోట్లు,మిజోరాంకు రూ.21.60 కోట్లు, నాగాలాండ్‌కు రూ.19.20 కోట్లు, సిక్కింకు రూ.23.60 కోట్లు, త్రిపురకు రూ.25 కోట్లు, పశ్చిమబెంగాల్‌కు రూ.468 కోట్లు విడుదల చేసింది.

### కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల 14 రాష్ట్రాలు వరద ప్రభావానికి గురయ్యారు. కేంద్ర బృందాలు పర్యటించి ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా అడ్వాన్స్‌గా నిదులు విడుదల చేస్తున్నట్టు హోం శాఖ తాజా ప్రకటనలో పేర్కొంది.

# మోడీ కలల ప్రాజెక్ట్ "బుల్లెట్ రైలు"కు.. జపాన్ అడ్డంకి!

మొదటి పేజి తరువాయి



జపాన్, భారతదేశంలో చాలా విషయాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. "ది హిందూ"లో వచ్చిన కథనం ప్రకారం.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నేతృత్వంలోని అధికారుల బృందం ఇటీవల జపాన్‌కు మూడు రోజుల పర్యటనకు వెళ్లింది. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ప్రాజెక్ట్ కోసం జపాన్ తన కంపెనీల నుంచి రైలు సెట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలను కొనుగోలు చేయాలని కోరుతోంది. అలాగే.. ప్రాజెక్టు వ్యయం, పూర్తి చేసే సమయానికి సంబంధించి ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం లేదని సమాచారం. 2027లో ముంబై–అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### జపాన్‌కు అధికారుల పరుగులు..

రైల్వే బోర్డు సభ్యుడు అనిల్ కుమార్ ఖండేల్వాల్, నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వివేక్ కుమార్ గుప్తా కూడా వైష్ణవ్‌తో పాటు జపాన్ వెళ్లారు. వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ కూడా ఈ ఏడాది చివర్లో టోక్యోలో పర్యటించనున్నారు. 508 కిలోమీటర్ల పొడవునా బుల్లెట్ ప్రాజెక్టు కోసం గుజరాత్, మహారాష్ట్రల్లో భూసేకరణ పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. 215 కిలోమీటర్ల మేర వయాడక్ట్ పనులు కూడా పూర్తయ్యాయి. కానీ.. భారతదేశం, జపాన్ మధ్య రోలింగ్ స్టాక్ అంటే రైలు సెట్లు, సిగ్నల్ సిస్టమ్‌లను సరఫరా చేయడానికి అయ్యే ఖర్చుకు సంబంధించి చర్యలు మందగించాయని సమాచారం.

### ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది..

ఈ ప్రాజెక్ట్ కోసం జపాన్ అన్ని రకాల సాంకేతిక మద్దతు, సాంకేతికతను అందిస్తోంది. అయితే దాని షరతు ఏమిటంటే సిగ్నలింగ్ సిస్టమ్, రైలు సెట్‌లను జపాన్ కంపెనీల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి. జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ యొక్క రుణ నిబంధనల ప్రకారం.. కవాసకి, హిటాచీ వంటి జపాన్ కంపెనీలు మాత్రమే ఈ టెండర్లు వేసేందుకు అవకాశం ఉంది. పెరుగుతున్న ప్రాజెక్ట్ వ్యయంపై ఏకాభిప్రాయం లేదు. దీని కోసం మొత్తం బడ్జెట్ రూ.1.08 లక్షల కోట్లు కాగా అందులో ఇప్పటికే రూ.60,372 కోట్లు ఖర్చు చేశారు.

### వ్యయం పెరిగే అవకాశం..

ఇందులో ఎక్కువ భాగం మౌలిక సదుపాయాల కల్పనకే వెచ్చించారు. ఇది రైలు సెట్‌లను కొనుగోలు చేయడానికి, సిగ్నలింగ్ సిస్టమ్‌ల ఇన్‌స్టాలేషన్‌కు ఖర్చులు పెరగనున్నట్లు సమాచారం. దీన్ని బట్టి ప్రాజెక్టు వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. షింకన్‌సెన్ టెక్నాలజీపై ఆధారపడిన జపాన్ రైలు సరిగ్గా 60 సంవత్సరాల క్రితం అక్టోబర్ 1, 1964న ప్రారంభించబడింది. ఇది ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు దాదాపు మూడు గంటల్లో దూరాన్ని చేరుతుందని అంచనా. ఈ ఏడాది ప్రారంభంలో సూరత్– బిలిమోరా మధ్య బుల్లెట్ రైలు 2026లో ప్రారంభమవుతుందని వైష్ణవ్ పేర్కొన్నారు. అయితే ఈ గడువు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు, భక్తులకు పండగే పండగ

మొదటి పేజి తరువాయి



ప్రతి విషయంలో టీటీడీ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుమలకు వచ్చి వెళ్లే భక్తులు టీటీడీపైన ఎలాంటి ఆరోపణలు చేయకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కంట్ డౌన్ మొదలైంది. ఈనెల మూడో తేదీ నుండి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. టీటీడీ ఈఓ శ్యామల రావు సంబంధిత అధికారులతో ఇప్పటికే అనేక సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులతో చర్చించారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేశారు. తిరుమాడ వీధుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీలో భక్తులు బస చెయ్యడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమాడ వీధుల్లోని గ్యాలరీల్లో బస చేసే శ్రీవారి భక్తులకి అల్పాహారం, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాలు సరైన సమయంలో అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ శ్యామలరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ. శ్రీవారి సేవలో తరిస్తున్న భక్త మండలి సభ్యుల సహకారం తీసుకోవాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు. టీటీడీ, అగ్నిమాపక, అటవీ శాఖ, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు శాఖతో పాటు తదితర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని టీటీడీ ఈఓ శ్యామల రావు సంబంధిత అధికారులకు సూచించారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఒక్కరు కూడా అసంతృప్తితో తిరుమల కొండ దిగకూడదని, ప్రతి భక్తుడిని సంతోషపరిచే పంపించాలా అధికారులు, సిబ్బంది పని చేయాలని టీటీడీ ఈఓ.శ్యామలరావు అధికారులకు సూచించారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు, టీటీడీ సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే భక్తులు వారి వాహనాలు పార్కింగ్ చేయాలని టీటీడీ అధికారులు మనవి చేస్తున్నారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో విద్యుత్ దీపాలంకరణతో పార్కులు, తిరుమలలోని అన్ని సర్కిల్స్ అందంగా అలంకరిస్తున్నారు. కలియుగ వైకుంఠ దైవం వెంకటేశ్వరుడు కొలువుతీరిన తిరుమలలో అక్టోబర్ నెలలో విశేష పర్వదినాలు ఇలా ఉన్నాయి.

# శాశ్వతంగా ఇంటి వద్దకే పెన్షన్ డబ్బులు

మొదటి పేజి తరువాయి



మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలులో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని గుర్తు చేశారు. ఒకటో తేదీన అధికారులు మీ ఇంటికొచ్చి పింఛను ఇస్తున్నారని వెల్లడించారు. ఈ ప్రక్రియ ఇకపై కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉద్యోగులకు జీతాలు సరిగా వచ్చేవి కావని.. జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదని.. ఇకపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారని.. తాము పెట్టుబడులు తీసుకువస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. 'గత ఐదేళ్లలో అధికార యంత్రాంగం నిర్వీర్యం అయింది. మళ్లీ 1995 నాటి సీఎంను చూస్తారు. వైసీపీ హయాంలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. 22ఏ పేరుతో భూములు దోచుకున్నారు. మీరు గెలిపించిన 21 మంది ఎంపీలే నేడు మన రాష్ట్రానికి సంజీవనిలా మారారు. వాళ్లు లేకుంటే ఎంత కష్టపడినా ఉపయోగం ఉండేది కాదు.గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు.. చెట్లు కొట్టేసే వారు. గతంలో సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది' అని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలోనే కర్నూలు నుంచి బళ్లారికి జాతీయ రహదారి తెస్తామని సీఎం రాయలసీమ ప్రజలకు హామీ ఇచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తామన్నారు. గతంలో ఉన్న నాసిరకం మద్యాన్ని కాదని మెరుగైన మద్యం పాలసీ తీసుకొచ్చామన్నారు. రూ.100 కోట్లతో మద్యం మాన్పించే కార్యక్రమం చేపడతామని మహిళలకు హామీ ఇచ్చారు. భర్తలకు మద్యం మాన్పించే బాధ్యత భార్యలదేనన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ పంపిణీని దీపావళి రోజుప్రారంభిస్తామని మరోసారి వెల్లడించారు.

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది

మొదటి పేజి తరువాయి



ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో హామీల పేరిట అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. తెలంగాణలో హైడ్రా పేరిట డ్రామా సృష్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హర్యానాలో కాంగ్రెస్ నేతలు 7 హామీలు అంటున్నారని... ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్‌ను నమ్మొద్దు అని చెప్పానని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. కొత్త కొత్త డ్రామాలు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో మోసపోయిన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కుటుంబం, బంధుప్రీతి, మైనార్టీ బుజ్జగింపులు, కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు 6 గ్యారంటీలు అన్నారని, ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను ఓట్లకోసం నమ్మించి దగా చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పూర్తిగా కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా అన్నారని, కానీ నెరవేర్చలేదని చెప్పారు. రైతుబంధు పేరిట అన్నీ బంద్ పెట్టారన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అన్నారని, కానీ అమలు చేయలేదన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళలకు ఎన్నికల్లో ఏడాదికి లక్ష రూపాయలు అన్నారని, అవి ఎప్పుడిస్తారో కూడా తెలియడం లేదన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి రావడానికే సరిపోతుంది కానీ ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని లక్ష్మణ్ విమర్శించారు. జీతాల మందం అప్పులు తెస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది 6 లక్షల మంది విద్యార్థులకు డబ్బులు లోన్ రూపంలో ఇస్తామని చెప్పారని అన్నారు. రైతులకు ఇచ్చింది రూ. 17 వేల కోట్లు మాత్రమేనని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మొదటి విడతలో రూ. 15 వేల కోట్లు అన్నారని ఆయన ప్రస్తావించారు. ఎంపీలు పార్లమెంట్‌లో తప్పుడు అంశాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ చట్టం తీసుకువస్తామని చెప్పారని అలా చేయలేదన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు చట్టం తీసుకురాలేదని ఎంపీ లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది.

మొదటి పేజి తరువాయి




11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాప్‌లకు లాటరీలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదలైందని చెప్పారు. ఇక ప్రీమియర్ షాపులకు, గీత కులస్తులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు.

### పూర్తి వివరాలు ఇవే..

దరఖాస్తు రుసుము రెండు లక్షల రూపాయలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మూడు విధానాల్లో దరఖాస్తుల స్వీకరిస్తామని, జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ఫీజు రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల మధ్య ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఎంఆర్‌పీ కంటే అధిక రేటు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్మిట్ రూములకు, బెల్ట్ షాపులకు అనుమతి లేదని తెలిపారు. ప్రీమియర్ షాపులకు ఫీజును రూ.1 కోటిగా నిశాంత్ కుమార్ నిర్ధారించారు. మద్యం షాపుల నిర్వహణపై నిరంతరం నిఘా ఉంటుందని, స్కూల్స్, టెంపుల్స్ ఉన్న చోట వంద మీటర్ల పరిధిలో ఎటువంటి మద్యం షాపులకు అనుమతి లేదని క్లారిటీ ఇచ్చారు. మద్యం షాపులు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై నూతన మద్యం పాలసీలో నిబంధనలను పొందుపరిచామని, బీసీల పేరుతో షాపులు వేరే వ్యక్తి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### పేరొందిన బ్రాండ్స్ దొరుకుతాయి

ప్రతి షాపులో కచ్చితంగా 2 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యంతో పాటు పేరొందిన బ్రాండ్స్ కూడా మద్యం షాపుల్లో దొరుకుతాయని, ఎవరన్నా నాణ్యత లేని మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొత్త మద్యం పాలసీ విధానం ఈ నెల 12వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఏ విధంగా న్యాయం చేయాలన్న దానిపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. కొత్త విధానం అమల్లోకి వచ్చేవరకు పాత విధానమే అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. నూతన విధానం పాలసీలో సిండికేట్ అయ్యే అవకాశం లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. 2017లో ఒక్కో షాపునకు 18 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పుడు అంతకంటే ఎక్కువ వస్తాయని ఆశిస్తున్నట్టు నిశాంత్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





రామగుండం (శుభోదయం న్యూస్) : ఈరోజు స్థానిక ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ భారతదేశం కోసం అహింస మార్గంలో భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రం గురించి ఆంగ్లేయులను పారదలిన సత్యహహింస మార్గంలో తన ప్రాణాలను కూడా లెక్కని చేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహా గొప్ప మహాత్మా గాంధీజీ వారి అడుగుజాడల్లో పనిచేయాలని ప్రతి ఒక్కరు కూడా గాంధీజీ ఆశయ సాధనలో కొనసాగాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామగుండం ఏ సి పి రమేష్, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, పాతపల్లి ఎల్లయ్య, పెద్దల్లి ప్రకాష్, ఎండి ముస్తఫా, గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, కొప్పుల శంకర్, యుగేందర్, యాకూబ్, ధూళికట్ట సతీష్, సింహాచలం, దాసరి సాంబమూర్తి, వరలక్ష్మి, తదితరులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా గోపు ఐలయ్య యాదవ్



గోదావరిఖని టౌన్: అక్టోబర్02, (శుభోదయం న్యూస్) : స్థానిక ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపు ఐలయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు రవీందర్, తోడేటి శంకర్ గౌడ్ నారాయణదాసు మారుతి , నూతి తిరుపతి జక్కుల తిరుపతి , మేకల కొమురయ్య నీరెటి శ్రీనివాసు బుర్రి వెంకన్న , సత్తు శ్రీనివాసు కొర్రి ఓదెలు , కోడి రామకృష్ణ ఆవుల వెంకటేష్ ,బచ్చలి రాములు చింటూ పిల్లి రమేష్ ఇరువురాళ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు



రామగుండం: అక్టోబర్02, (శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ యువజన నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ మరియు భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల



జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి, లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటానికి పూల మాలలు వేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరూ అహింసా మార్గంలో నడవాలని, భారత దేశ మొదటి రైల్వే శాఖ మతమంత్రి , మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం జైజవాన్ జైకిసాన్ అనేది ఇప్పటికి మనందరం పాటించాలని, రామగుండం కార్పోరేషన్ ఏరియాలో భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి, భవిష్యత్తు తరాలకు వారు చేసిన త్యాగాలు, వారి పోరాటాలు తెలిసే అవకాశం ఉంటుందని , కాబట్టి రామగుండం నగర మేయర్, కమీషనర్ లకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పక్షాన జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువజన నాయకులు మొలుగూరి మహేష్, విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్, సదానందం గౌడ్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి

మహాత్ముల సేవలు మరవద్దు: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నాయకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తుడు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. తెలుగు వారందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతి అందిచే పండుగ, మన సాంస్కృతి సాంప్రదాయాలు తెలిపే పండుగ, మన బతుకమ్మ పండుగ అన్నారు. 9రోజుల పాటు ఆటపాటలతో మహిళందరు ఊరు వాడ అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొనే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.

## ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో గాంధీ జయంతి వేడుకలు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఛైర్మన్ శ్రీ చందు రామారావు హాజరయ్యారు. ప్రధానాధ్యాపకులు డా. ఎస్. వి. పవన్ కుమార్, డిప్లొమా ప్రిన్సిపల్ శ్రీ బి. జీవన్ కుమార్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ శ్రీ చందు, సిబ్బంది మరియు విద్యార్థులు ఈ వేడుకలకు హాజరయ్యారు.కార్యక్రమం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, గౌరవ నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభమైంది. ముఖ్య అతిథి శ్రీ చందు రామారావు గాంధీజీ ఆలోచనల ప్రాముఖ్యత మరియు వాటిని నేటి విద్యార్థులు తమ జీవితాల్లో అనుసరించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. గాంధీజీ యొక్క సత్యం, అహింస, పట్టుదల వంటి సిద్ధాంతాలు విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణానికి ఎంత ముఖ్యమో తెలిపారు.ప్రధానాచార్యులు డా. ఎస్. వి. పవన్ కుమార్ గాంధీజీ యొక్క ఆశయాలు విద్యలో మరియు సమాజ సేవలో ఎంత ముఖ్యమో వివరించారు. ఆయన ఉపన్యాసంలో విద్యార్థులు గాంధీజీ సందేశాలను అనుసరించి సమాజంలో ఒకరికొకరు సహాయపడుతూ ముందుకు సాగాలని సూచించారు. డిప్లొమా ప్రిన్సిపాల్ శ్రీ బి. జీవన్ కుమార్ గాంధీజీ తత్వాలు విద్యార్థుల జీవితంలో మానవీయ విలువలు కలిగించడంలో ఎంత ముఖ్యమో వివరించారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీ చందు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గాంధీజీ ఆలోచనల స్ఫూర్తితో సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలని, విద్యార్థులు తమ విద్య ద్వారా సమాజానికి మేలు చేయగలరని చెప్పారు.కార్యక్రమంలో విద్యార్థులు గాంధీజీ జీవితంపై ప్రదర్శనలు ఇచ్చారు. గాంధీజీ ఆశయాలను పాటిస్తూ, విద్యార్థులు మరియు సిబ్బంది స్ఫూర్తిదాయకంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నేటి తరానికి గాంధీజీ చూపించిన మార్గం స్ఫూర్తిని ఇస్తూ విజయవంతంగా ముగిసింది.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ బంగి అనిల్ కుమార్



గోదావరిఖని టౌన్: అక్టోబర్02, (శుభోదయం న్యూస్) రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ , నగర మేయర్ బంగి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛతా హీ సేవా %-% 2024 కార్యక్రమ%శీ%లో భాగంగా పూల మాల వేసి , శాలువా కప్పి , ప్రశంశా పత్రం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , ధాతు శ్రీనివాస్ , కన్నూరి సతీష్ , కొమ్ము వేణు , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , కల్వల సంజీవ్, సలీం పలువురు నాయకులు , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , సెక్రెటరీ రాజు , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ లు శంకర్ రావు , కరుణాకర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా రామగుండం నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



రామగుండం: అక్టోబర్02, (శుభోదయం న్యూస్) స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మ గాంధీ దేశం కోసం చేసిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు రామగుండం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గన నివాళులు అర్పించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...... జాతీయ "పితామహుడు"గా పేర్కొనబడిన గాంధీ యొక్క అహింసా ప్రతిఘటన సూత్రాలు బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క విజయవంతమైన పోరాటంలో కీలక పాత్ర పోషించాయి అని కీర్తించారు. స్వాతంత్ర సమరయోధులను అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్యం సాధించడంలో ముఖ్య భూమిక పోషించారని హర్షం వ్యక్తం చేశారు. నేడు అదే శైలిలో భారతదేశ నవనిర్మాణం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభినవ భారతదేశ జాతి పితగా కీర్తింపబడడం స్వాగతించబడిన, హర్షించదగిన విషయమని ప్రశంసించారు. నాటి జాతిపిత గాంధీ స్ఫూర్తితో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భారతదేశాన్ని చూసి ప్రపంచ దేశాలు సెల్యూట్ కొడుతున్నాయి అంటే అది కేవలం జాతిపితల వలన సాధ్యమవుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు ఖ్యాతం వెంకటరమణ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ గోపగాని నవీన్ గౌడ్ ప్రవీణ్ అందే రాజకుమార్ మామిడి వీరేశం బుంగ మహేష్ ఫంగరవి బండారి శ్యామ్ భాష బోయిన రాకేష్ జక్కన బాలకిషన్ వెంకటేష్ రాహుల్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామ పంచాయతీలో మహాత్మ గాంధీ జయంతి....



దోమ, (శుభోదయం న్యూస్): వికారాబాద్ జిల్లా మండల దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ దేశం కోసం చేసిన సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ఎంఈఓ వెంకట్, సెక్రటరీ రవీందర్ రెడ్డి, మేడి శెట్టి మల్లేశం, సారంగి,లింగయ్య, కారోబార్ రమేష్,అంగన్వాడి టీచర్స్,ఆశ వర్కర్స్,పంచాయతీ సిబ్బంది,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోమ గ్రామ పంచాయతీలో జాతి పితకు నివాళులు...

సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్):గాంధీజీ కన్నకలలు" అహింస సత్యమేవ జయతే అతివకు రక్షణ పల్లెల ప్రగతి వంటివి కలగానే మిగిలిపోయావి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు.బుదవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామంచాయతీ లో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మహేష్ బాబు,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ రాజగోపాలచారి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాష ,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి,అంగన్వాడీ, అష వర్కర్స్,పంచాయతీ మాజీ వార్డు సభ్యులు,గ్రామస్తులతో కలిసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సమావేశంలో పంచాయతీకి సంబంధించినవి వివరించారు.గ్రామపంచాయతీ 2023 జిల్లా స్థాయి అవార్డుల్లో దోమ గ్రామంచాయతీకి అవార్డ్ రావడం తో పారితోషికం కింద 2023 నవంబర్ లో వచ్చిన 10 లక్షల రూపాయల పని కి సంబంధించిన వర్క్ ప్రొసీడింగ్స్ ఎందుకు చూపలేదని మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంచాయతీ కి అవార్డ్ రావడం వల్లే జిల్లా స్థాయిలో ప్రత్యేక నిధులు పది లక్షల వర్క్ వచ్చింది.అని అట్టి పనిని పాత బాడీ చేయడానికి గ్రామ సభలో తీర్మానం చేయాలని గ్రామ సభకు హాజరు అయిన అందరు ఆమోదించారు.

## మార్కండేయ కాలనీలో మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



గోదావరిఖని టౌన్ : అక్టోబర్02,(శుభోదయం న్యూస్):గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ 26 వ డివిజన్ లో సీనియర్ దర్శకులు, కళాకారులు దామెర శంకర్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలుఘనంగా నిర్వహించినారు. చిత్రపటానికి పూలమాలలు వేసి భారత స్వతంత్ర్య ఉద్యమంలోవారు చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా దామెర శంకర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ ఇప్పటికి మనం అందరం పాటించాలని, రామగుండం కార్పొరేషన్ ఏరియాలో స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తు తరాలకు త్యాగాలు, పోరాటాలు తెలిసే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దామెర శంకర్, దయానంద్ గాంధీ, అమరేందర్, మురళీధర్ యాదవ్, మేజిక్ రాజా, సతీష్, సురేష్, డాక్టర్ శంకర్ లింగం, కనకయ్య, సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్





రామగుండం: అక్టోబర్02, (శుభోదయం న్యూస్ ) గోదావరిఖని/ 8 ఇంక్లైన్ కాలనీ లోని గణేష్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది. గణేష్ నగర్ లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో సందడి చేశారు ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.. సాంప్రదాయాలకు సంస్కృతికి ఒక నిదర్శనం అని బతుకమ్మ పండుగను తంగేడు పువ్వుతో పేర్చి తీరక్క పూలతో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను నిలిపి తయారు చేయడం జరుగుతుందని అన్నారు ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు మరియు విజయదశమి శుభాకాంక్షలు ఆవుల రాజేష్ యాదవ్ తెలిపారు. ముఖ్యంగా యువతకు, పిల్లలకు బతుకమ్మ యొక్క విశిష్టతను పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు అధ్యక్షులు పసికంటి సురేందర్ మేక లింగయ్య కిరణ్ కుమార్ జైపాల్ రెడ్డి, మునిరాజు యాదవ్, సంపత్ ముదిరాజ్, విక్కీ, మహిళా సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ

### సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి గారి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ గంజి మైదాన్ లో గల గాంధీ విగ్రహానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ గారు మరియు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది



రఘునందన్ రావు మాట్లాడుతూ గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కనబడుతుందని పట్టణ వాసులందరూ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించుకోవాలని వార్డులను శుభ్రంగా ఉంచుకుంటూ చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడకుండా స్వచ్ఛతను పాటించాలని మనం ముందుగా పాటిస్తూ మహిళలందరూ ప్లాస్టిక్ మహమ్మారిని అరికట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఇతరులకు స్వచ్ఛత గురించి తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి స్వచ్ఛ భారత్ నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాని పిలుపుమేరకు దేశంలో గల చెత్తను తొలగిస్తున్నామని గత 11 సంవత్సరాలు దేశంలో ప్రజల భాగస్వామ్యం జరిగింద అని సంవత్సరాలుగా నరేంద్ర మోడీ కొంతమంది రాజకీయ నాయకుల బుర్రల్లో కల చెత్తను కూడా తొలగించడం జరిగిందని హైడ్రాకు సంబంధించి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు రావడం సందర్భంలో ఒక అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేయడం జరిగింది హైడ్రా యొక్క విధివిధానాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలని నీటి వనరుల కోసం ప్రభుత్వ భూముల కోసం భాగ్యనగరం గతంలో మరియు భవిష్యత్తులో ఎలా ఉంటుందో వివరించాలని మల్లన్న సాగర మూసి అంటూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించుకోదని ఒక ఆడబిడ్డను అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని వారి పైన సైబరాబాద్ కమిషనర్ గారికి కంప్లీట్ ఇస్తామన్నారు. మరియు బీబీ పాటిల్ గారు మాట్లాడుతూ మోడీ గారి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ పాటించాలని భవిష్యత్తులో ప్లాస్టిక్ రహిత భారతదేశ నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ నిర్మాణం కోసం ప్రజలందరూ కట్టు కలిసి కృషి చేయాలన్నారు మరియు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి సూచన మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు రోడ్లను శుభ్రం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని ఆమె కోరడం జరిగింది అనంతరం వాణిజ్యసముదాలకు వెళుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయడం జరిగింది అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖాది క్లాత్ ను కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు డాక్టర్ రాజు గౌడ్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్ కసిని వాసు రమేష్ మాణిక్ రావు రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ ద్వారకా రవి కోవూరు సంగమేశ్వర్ జగన్ వేణుమాధవ్ తులసి రెడ్డి నరేన్ పాండే శ్రీనివాస్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మల్లేశం మురళీధర్ రెడ్డి బసవరాజ్ పటేల్ బుర్ర ప్రవీణ్ యాదవ్ సాయి రెడ్డి రాము రవిశంకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా నీవు చూపిన బాటలో నడుస్తాం

### గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీ రాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): మహాత్ముడు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని ఎండిఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంతో పాటు అల్విన్ కాలనీల్లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్



రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారితో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ మహాత్ముడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస అనే ఆయుధాలతో దేశానికి దాస్య శృంఖలాల నుంచి విముక్తి కల్పించిన గొప్ప చరిత్ర గాంధీ సొంతమన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ ఆయన ఒక్కతాటి మీద నడిపించారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ గారు,మధు గారు,అఫజల్ గారు,నరసింహ రెడ్డి గారు,శ్రీధర్ మరియు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అహింసతో భారతావనికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు బాపూజీ

### నీలం మధు ముదిరాజ్

### చిట్కుల్లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నీలం



మధు ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో కవిత, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణరెడ్డి,కృష్ణ,చాకలి వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరులో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఈరోజు జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్క్ వద్ద శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో, బండ్లగూడ కాలనీలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో, ఆల్విన్ కాలనీలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం స్వచ్ఛ హి సేసవా కార్యక్రమంలో



భాగంగా ఎంపికైన ఉత్తమ పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



పటాన్చెరు: (శుభోదయం న్యూస్):సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, అలాగే బీరంగూడ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం ప్రముఖ సామాజిక సేవనాయకులు రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ భారత పిత మహాత్మా గాంధీ భారతదేశానికి అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం సాధించిన గొప్ప నాయకుడు, భారతీయ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్ళ పాలనను అంతమొందించి మా భారతదేశాన్ని మేమే పరిపాలించుకుంటామని కూకటివేల తరిమికొట్టిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు. మహనీయులు ప్రాణాలకు తెగించి స్వాతంత్ర పోరాటానికి నడుం బిగించిన నాయకులు నేటి సమాజం కి స్ఫూర్తిదాయకులు అన్నారు, నేటి సమాజంలోయువతి యువకులు స్వాతంత్ర్య ఉద్యమ పితామహుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీని, స్వాతంత్ర సమరయోధులను, సామాజిక ఉద్యమ పోరాట నాయకులను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవలో ముందుకు రావాలన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్ పట్టణ అధ్యక్షులు ఆగరెడ్డి కౌన్సిలర్ పద్మావతి గోపి అనిల్ చారి దుర్గపురఘు లక్ష్మయ్య ఆకుల సాయి శ్రవణ్ మరియు బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కొడకంచి"లో 155వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### బిపూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ.."



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో మహాత్మా గాంధీ 155వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ, సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అంటూ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చేట్టి శివరాజ్ మరియు తాజా మాజీ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్ మరియు మాజీ వార్డ్ సభ్యులు హరి శంకర్ గౌడ్ పాతూరి మల్లేష్ మద్దికుంట నాగరాజు మద్దికుంట వీరేందర్ సోలక్పల్లి వెంకటేష్ గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ 155 వ జయంతి



లింగంపేట(శుభోదయం న్యూస్ ):- మండలంలోని భవానీపేట గ్రామంలో ఘనంగా. మహాత్మా గాంధీ జయంతి జరుపుకొన్నారు.ఉప సర్పంచ్ మాట్లాడుతూ నా జీవితమే నా సందేశం" అని మహాత్మా గాంధీ అన్నారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, అక్టోబర్ 2, 1869న పోర్‌బందర్‌లో జన్మించారు. న్యాయవాది, సామాజిక కార్యకర్త, రాజకీయవేత్త, రచయిత, అతను భారత స్వాతంత్ర్యం కోసం జాతీయవాద ఉద్యమానికి అధిపతి అయ్యాడు. అతని నిస్సంకోచమైన చర్యలకు అతను జాతిపితగా కీర్తించబడ్డాడు. ఆయన గౌరవార్థం మనం ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 వ తేదీన గాంధీ జయంతిని జరుపుకుంటాం దానిని జాతీయ సెలవుదినంగా కూడా ప్రకటిస్తాము. కానీభారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. దండి మార్చ్, క్విట్ ఇండియా ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం మొదలైన ఉద్యమాలు ఆయన నాయకత్వంలో జరిగాయి. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో జీవితం ఎలా ఉందో తెలిసిన ఎవరైనా మహాత్మా గాంధీ దేశం కోసం చేసిన పనిని మెచ్చుకోకుండా ఉండరు. ఈ రోజు మనలో ప్రతి ఒక్కరికి మనం ఎంత కృతజ్ఞతతో ఉండాలో మరియు మనం ఎలాంటి జీవితాన్ని గడపాలని ఆకాంక్షించాలో గుర్తు చేయడానికి మరొక రోజు మనమందరం మన జీవితాలను మరింత అర్థవంతంగా జీవించడం ప్రారంభించడానికి మన వంతు ప్రయత్నం చేద్దాం. మన దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. కాబట్టి మన దేశ పురోగమనం కోసం కష్టపడి పనిచేసేలా యువ తరానికి కూడా స్ఫూర్తినిద్దాం.ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ ఉప సర్పంచ్ కొలిమి కుమార్, ఎంపిటిసి ఆకుల సురేందర్,కమ్మరి పందరి, వడ్ల విట్టల్, ఆకుల మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేరుగు జీవన్, కొలిమి సందీప్, గుండ్ర సత్యం,ఎమ్ సాయిలు,సంగయ్య, బాలయ్య, ఎస్ వెంకటి, కారోబార్ అంజయ్య, పి కే శ్రీను, దన్ రాజ్, నారాయణ,సాలె నారాయణ, కొలిమి రాములు,అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### న్యాయపరంగా మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితుల తరపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : తెలంగాణ భవన్ కి వచ్చిన హైడ్రా, మూసీ బాధితులకు భరోసా ఇచ్చిన కేటీఆర్ మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మూర?పు చర్యలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పేదల ఇళ్లు ఒక్కటి కూడా కూల్చనివ్వమని చెప్పారు. అన్ని పర్మిషన్లు ఉన్న కూడా ప్రభుత్వం తమను ఇబ్బంది పెడుతోందంటూ తెలంగాణ భవన్ కు వచ్చిన బాధితులతో కేటీఆర్ మాట్లాడారు. బాధితులకు బీఆర్ఎస్ లీగల్



టీమ్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రతిపక్షంగా ఓ వైపు పోరాటం చేస్తూనే పేద ప్రజల తరపున లీగల్ గానూ ఫైట్ చేస్తామన్నారు. హైడ్రా, మూసీ బాధితులకు లీగల్ గా సాయం చేసేందుకు తెలంగాణ భవన్ లో లాయర్ల బృందం ఉంటుందని కేటీఆర్ చెప్పారు. అన్ని పర్మిషన్లు ఇచ్చి ప్రజల దగ్గర నుంచి ట్యాక్స్ వసూలు చేసి ఇప్పుడు వాళ్ల ఇండ్లు కూల్చటమనేది దుర్మార్గమని చెప్పారు. ఈ సందర్భంగా బాధితులు కేటీఆర్ కు తమ గోడును చెప్పుకున్నారు. కేసీఆర్ హయాంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి మధుసూదనా చారి వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు పోరండ్ల శారద పుట్టినరోజు వేడుకలు



గోదావరిఖని టౌన్: అక్టోబర్02, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని గాంధీనగర్ బాలల సంరక్షణ సంస్థ లో 38 డివిజన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోరండ్ల శారద గారి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమానికి వచ్చి పిల్లల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పోరండ్ల శారద గారు అన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు పోచంపల్లి రాజన్న, పిల్లలు మరియు డిసిఐసి పెద్దపల్లి జిల్లా కమిటీ మెంబర్ సయ్యా జావిద్ పాషా, బొడిగె రమ,తదితరులు పాల్గొన్నారు.

## : మూసీ నది ప్రక్షాలనతో పాటు మంజీరా నదిని పరిరక్షించాలి

### దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు

### మెట్టు శ్రీధర్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులుమెట్టు శ్రీధర్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమూసీనది పక్షాలనతో పాటుగోదావరి ఉపనది అయినటువంటి మంజీరా నదిని కాలుష్యం బారినుండి రక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, స్వచ్ఛ భారత్ పేరుతో కేంద్రప్రభుత్వం గాందీజయంతి రోజున పరిసరాలశు భ్రత కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమే గానీ భావితరాలకు సాగుకు తాగుకు ఉపయోగపడే మంజీరా నది హైదరాబాద్ నుండి నాలాల



ద్వారావచ్చే నీరు కంపేనీలు విడుదలచేసే రసాయనాలు నక్కవాగుద్వారా ఇస్మాయిల్ ఖాన్ పేట్ పరిసరప్రాంతంలో మంజీరా నదిలో కలవడం జరుగుతుందని మెట్టుశ్రీధర్ అన్నారు ఈ నీరు చివరకు కామారెడ్డి జిల్లాపరిధిలోని నిజాం సాగర్లో కలుస్తుందని ఈ నదిని రక్షించుకోకపోతే భవిష్యత్ ప్రశ్నార్థకమే అని దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్, మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. హైదరాబాద్ లోని కుంటలు చెరువులు రక్షించాలని ప్రభుత్వం హైడ్రా సంస్థను ఏర్పాటు చేసిందని మూసీ నది సుందరీకరణ కోసం లక్షల కోట్లు వెచ్చిస్తుందని హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉండి సాగు తాగునీటిని అందించే మంజీరా నది కాలుష్యం పై ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని కాలుష్యంభారినుండి మంజీరా నదిని రక్షించుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వాసులపై ఉందని డా. ఏర్పుల శ్రీనివాస్, మెట్టు శ్రీధర్ పేర్కొనడం జరిగింది, ప్రభుత్వం స్పందిచకపోతే నాయకుల్ని ప్రజల్ని ఐక్యం చేసి గ్రీన్ ట్రీబ్యునల్ ను ఆశ్రయించనునంట్లు నాయకులు తెలిపారు. రాజ్యంగంలోని ఆర్టికల్ 21జీవితం వ్యక్తిగత స్వేచ్ఛ అనే ప్రాథమిక హక్కు ప్రకారం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యంలేనటువంటి పరిసరాలను అందిచాలని నీటి కాలుష్యనివారణ చట్టం 1974 ను తుంగలో తొక్కడం భాధాకరమని డాక్టర్ శ్రీనివాస్, మెట్టుశ్రీధర్ అన్నారు మూసీ నది పరిరక్షణ తరహాలో మంజీరా నది పరిరక్షణకు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేయాలని వీరు అభిప్రాయపడటం జరిగిందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేసి మంజీరా నదిని కూడా పరిరక్షించి కావాల్సిన మరమ్మతులను చేస్తారని ప్రజల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా మంత్రులను, పార్లమెంట్ సభ్యులను, ప్రభుత్వ ఉన్నత అధికారులను కోరుకుంటున్నామన్నారు.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపుకు విశేష స్పందన



బుచ్చియ్యపేట, (శుభోదయం న్యూస్): అమ్మ హెల్పింగ్ హార్ట్స్, గ్రామీణ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని వడ్డాది జడ్పీ హైస్కూల్ గ్రౌండ్లో బుధవారం నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఉత్తరాంధ్ర,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విద్యార్థులు,యువకులు,మహిళలు, దివ్యాంగులు,ఉద్యోగులు అన్ని వర్గాల వారు రక్తదానం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎంత పెద్ద ఎత్తున బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం ఇదే తొలిసారి అని,విశేష స్పందన లభిస్తోందని వందేమాతరం బ్లడ్ బ్యాంక్ చైర్మన్, ఉత్తరాంధ్ర రక్తదాన ప్రచారకర్త వినోద్ బాలు తెలిపారు. 2022 గాంధీ జయంతి రోజున ఇదే గ్రౌండ్లో 678 యూనిట్ల బ్లడ్ సేకరించామని గుర్తు చేశారు. జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పోలీసు రెవెన్యూ అధికారులు శిబిరంలో పాల్గొన్నారు. అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు, వివిధ గ్రామాల యువకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రక్తదాతలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించారు.బ్లడ్ డొనేషన్ క్యాంపు సందర్భంగా వడ్డాది హైస్కూల్ జాతరలా మారింది.ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద,మాజీ ఎమ్మెల్యే గవరెడ్డి రామానాయుడు,బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తదితరులు శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు.

## విశాలాక్షి ఖాదీ గ్రామీణ సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



యాడికి (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని విశాలాక్షి ఖాదీ గ్రామీణ సేవా సంస్థ అధినేత గుండా నారాయణ స్వామి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన రోడ్డు లోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు , యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మరియు మండల బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది. ముందుగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి మహాత్మ గాంధీ అమర్ రహే అంటూ నినాదాల చేశారు. ఈ సందర్భంగా గుండా నారాయణస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో విదేశీ వస్తు బహిష్కరణ కీలక పాత్ర పోషించిందని ,గాంధీజీ పిలుపుమేరకు భారతీయులు ఖాదీ దుస్తులు ధరించి స్వాతంత్ర్య సంగ్రామానికి మద్దతు పలికారన్నారు.ఈ నేపథ్యంలో మహాత్ముడి జయంతిని 'జాతీయ ఖాదీ దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు.అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. అదేవిధంగా సుమారు 400 మంది కి అల్పాహారం తయారు చేసి అక్కడికి వచ్చిన వారికి పెట్టారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ యాజమాన్యం మరియు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జూటూరు అబ్దుల్ రజాక్ ,మురళి లక్ష్మయ్య, శివ, పోలా రామాంజనేయులు , దేవేంద్ర , భరత్, చంద్రశేఖర్ , మీసేవ జగదీష్, మహేష్ , రాంబాబు , నీలకంఠ , లక్ష్మీనారాయణ , ప్రసాద్ ,లింగం చంద్రశేఖర్, లోకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ ! మాస్టర్ వీవర్స్ కు మంచి బుద్ధి ప్రసాదించు!!

### చేనేత వస్త్రాలను ధరించండి - నేతన్నని కాపాడుకుందాం.



యాడికి (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పట్టు పోగులతో మాల చేసి,పూలమాల వేయడం జరిగింది. అనంతరం చేనేత కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది . గాంధీజీ జయంతి సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ మామిల్ల నారాయణస్వామి మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందర్ లో జన్మించారు. మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి భారతజాతిని ఏకం చేయడానికి గాంధీజీ నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమ ,సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, శాంతి అహింస పద్ధతుల ద్వారానే మన దేశానికి స్వాతంత్రం లభిస్తుందని అభిప్రాయపడ్డాడు. అందుకోసం భారత జాతిని ఏకం చేయడం కోసం భారతదేశంలోని నాటి 35 కోట్ల జనాభాలో 20 శాతం ఉన్న ఐదు కోట్ల మంది చేనేత కార్మికులను కలుపుకొని ఉద్యమాన్ని నడిపించడం జరిగింది. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ధరించండి అనే నినాదంతో భారత జాతిని ఏకం చేయడం జరిగింది. ఆనాటి రోజుల్లో ప్రతి గ్రామంలో ప్రతి పట్టణంలో మగ్గం వాటు రోకలి పోటు లేని గ్రామం గాని పట్టణం గాని ఉండేవి కావు. అందుకే ఈ స్వదేశీ ఉద్యమం ద్వారా ఏకం చేసి మన దేశానికి స్వతంత్రం రావడానికి కారణమైంది.నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. ప్రస్తుతం చేనేత కార్మికులు అందరూ కూడా మాస్టర్ వీవర్స్ చేతిలో నలిగిపోతున్నారు. వారిచ్చిందే కూలి వారు చెల్లించేదే వేతనం. కాబట్టి మాస్టర్ వీవర్స్ తగ్గించిన చీరలు కూలి రేట్లు అని పెంచాలని మాస్టర్ వీవర్స్ కు మంచి బుద్ధీ ప్రసాదించాలని జాతిపిత మహాత్మా గాంధీని వేడుకుంటున్నాము. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతలకు బడ్జెట్లో అత్యధికంగా నిధులు కేటాయించాలి. స్వర్గీయ నందమూరి తారక రామారావు, దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాలలో చేనేతలకు సంక్షేమానికి కృషి చేయడం జరిగినది. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ పాదయాత్రలో చేనేత కార్మికులకు అనుబంధ కార్మికులకు నేతన్న నేస్తం 30 వేల రూపాయలు, ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు అమలు చేస్తానని , చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తానని నేత బజార్లు ఏర్పాటు చేస్తానని, చేనేత కార్మికుల ముడి సరుకు కు పట్టు నూలు రాయితీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తానని 90% సబ్సిడీతో మగ్గం పరికరాలను అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి దేవి కూడా మీడియా ద్వారా తెలుగు రాష్ట్రంలోని ప్రజలందరికీ కూడా దసరా ఇతరా పండుగల సందర్భంగచేనేత వస్త్రాలు అందరించండి చేనేత కార్మికులను ఆదుకోండి అని చెప్పడం జరిగింది కావున ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాతీయ చేనేత ఐక్యవేదిక కన్వీనర్ మామిళ్ళ నారాయణస్వామి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక తాడిపత్రి ఇంచార్జ్ వేల్పుల మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు పొట్లూరు నరసింహయ్య, పప్పు వెంకటేష్, హాజీపీరా, పామిశెట్టి గోపీనాథ్, లెజెండ్ వెంకటస్వామి, ఆంజనేయులు, కుల్లాయ రెడ్డి, రామాంజనేయులు, ఉక్కిసల లక్ష్మీనారాయణ,మధు ఆచారి, బోనాల తిరుపతయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడు మోజులో భర్తకు కూల్ డ్రింక్స్ లో పురుగుల మందు ఇచ్చి చంపిందని మృతుడి తల్లిదండ్రులు ఆరోపణ



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా కారంపూడి మండల శివారులోని సింగరేట్ల తండా లో నివాసం ఉంటున్న బాణావతి గోపి నాయక్ 35 హనిమి బాయి 31 దంపతులకు ముగ్గురు పిల్లలు మాధురి బాయి. గాయత్రి బాయి. దేవాన్ష్. పొలం పనులు చేసుకునే వారు గత కొంతకాలంగా భార్య హనిమి బాయి పేటసన్నిగండ్ల గ్రామానికి చెందిన ఒక ముస్లిం యువకుడుతో వివేహేతర సంబంధం ఉంది. ఈ నేపథ్యంలో కుటుంబంలో తరచూ గొడవలు అవుతూ వస్తున్నాయి ఇదే విషయమై గొడవలు కాగా దాదాపు ఒక వారం రోజుల క్రితం భర్త గోపి నాయక్ కి



కూల్ డ్రింక్స్ లో పురుగుల మందు కలిపి తాగి తాగడంతో హాస్పిటల్లో చేర్పించారు. కారంపూడి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వారు ఫలితం లేదు అనడంతో నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ లో చేర్పించారు వారం రోజులు లక్షలు ఖర్చుపెట్టి వైద్యంచేసిన ఫలితం లేకపోవడంతో నిన్న అనగా ఒకటవ తేదీనాడు గోపీనాయక్ చనిపోయాడు. తను కుమారుడు చనిపోవడానికి తమకోడలు.మృతిని భార్య అయినా అనిమీబాయి నే కారణం అని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు అమాయకుడైన తమ కుమారుడికి బలవంతంగా కూలి డ్రింక్స్ పురుగుల మందు కలిపి తమ కోడలు హనీమీ బాయ్ మరియు ఆమె తల్లిదండ్రులు కలిపి తమ కొడుకుని చంపేసి చిన్నపిల్లల్ని అనాధలు చేశారని కన్నీటి పర్వతమయ్యారు. ఇంత జరుగుతున్న తమకు సరైన న్యాయం చేయలేదంటూ మృతదేహంతో స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించారు పోలీస్ శాఖ వారు వారికి సరైన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు ఈ సందర్భంగా మృతుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కొడుకు అమాయకుడని తమ కోడలు అక్రమ సంబంధానికి తమ కొడుకు అడ్డు వస్తున్నాడని. ఎన్నోసార్లు తమ కొడుకు పై హత్యా ప్రయత్నం చేసిందని పెద్దమనుసులు సర్ది చెప్పి కుటుంబంలో గొడవలు వద్దు అంటూ ఎన్నిసార్లు చెప్పిన తన పద్ధతి మార్చుకోకుండా తమ కోడలు మరియు ఆమె తల్లిదండ్రులు అందరు కలిపి తమ కొడుక్కి బలవంతంగా కూల్ డ్రింక్స్ లో పురుగుల మందు కలిపి ఇచ్చారని అంత జరిగిన కూడా 48 గంటల వరకు ఏమి చెప్పకపోవడంతో పరిస్థితి విషమించి చనిపోయాడని లక్షల ఖర్చుచేసి హాస్పిటల్లో చూపించినా ఫలితం లేకపోవడంతో ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారని తాముకూడా వృద్ధాప్యంలో ఉన్నామని పిల్లలకి తమకి తగిన న్యాయం చేయాలంటూ మృతుడి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## దసరా సెలవుల దృష్ట్యా దొంగతనాలు మరియు సీసీ కెమెరాలు మీద ప్రజలకు సిఐ సూచనలు..



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా ఉదయగిరి స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉదయగిరి సీఐ వెంకట్రావు దసరా సెలవులలో జరుగుతున్న దొంగతనాలపై పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు మాట్లాడుతూ గ్రామాలలోనీ మరియు పట్టణాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరమని, కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలన్నారు.పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది విహార యాత్రలకు ప్రయాణం చేస్తుంటారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారని, సెలవులలో విహార యాత్రలు, తీర్థ యాత్రలు, ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు,పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలని, ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, అదేవిధంగా బయట గేటుకు తాళం వేయకపోవడం మంచిదన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని,విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని,తాళం చెవి ఇంటి పరిసర ప్రాంతాలలో పెట్టకూడదని,అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదన్నారు.అపార్ట్మెంట్లలో కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.పగటి వేళల్లో కాలనీల్లో చిరువ్యాపారుల్లా, సేల్స్ రిప్రజెంటేటివ్లా, అడ్రెస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ రెక్కీ నిర్వహిస్తారు. అనుమానాస్పద వ్యక్తులుంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు మరియు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని, లేదా ఎక్కువ రోజులు ఉళ్ళకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలని సూచించారు వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కొట్టేయాలని , ఇంట్లో ఎటువంటి శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తం కావాలి. అలసత్వం ప్రదర్శించరాదుఅని,అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ,ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరాతీయడం, వారి ఫోన్ నెంబర్లును, వివరాలను సేకరించాలి. దీని ద్వారా చోరీలు జరిగే అవకాశాలను నివారించవచ్చన్నారు .కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ పోలీస్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర పెట్టుకోవాలన్నారు.. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభంగా ఉంటుందని,ఎప్పుడు కూడా స్థానిక సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్ ల నెంబర్ లు 9440700001,ఉదయగిరి ఎస్సై, 9440700002,సీతారాంపురం ఎస్ఐ,9440700003,దుత్తలూరు ఎస్సై,9440700004,వరికుంటపాడు ఎస్సై,9440700005. నెంబర్లు దగ్గరుంచుకోవడం మంచిదన్నారు.కాలనీలలో/గ్రామాలలో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 112 డయల్ కు సమాచారం అందించాలి . సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కేటీఆర్ టెక్నో స్కూల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శ్రీ శారద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి తెలిపారు. 3వ తేదీ గురువారంనుంచి 12 తేదీ శనివారం వరకు శ్రీ శారదా దేవి నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుతామని ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అవుతారని కమిటీ వారు తెలిపారు.

## ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటగాళ్లకు క్రికెట్ డ్రస్సులు పంపిణి



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల మ్యాచ్ లకు ఎంపిక అయిన అండర్ 14 జిల్లా క్రికెటర్ లకు రెండు వైట్ టి షర్ట్స్, ఒక్క కలర్ లోయర్ పంపిణి కార్యక్రమం మంగమూరు రోడ్డు లోని లార్డ్స్ మైదానంలో జరిగింది ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శ్రీ .నాగిశెట్టి మోహన్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్




ఈమధ్య కాలంలో నూతన కమిటీ ఎంపిక అయింది రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవాడ పార్లమెంట్ సభ్యుడు గౌ.శ్రీ . కేసినేని శివానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌ.శ్రీ. సతీష్ ఎన్నికయ్యారు వారికి అభినందనలు తెలియజేశారు అలాగే ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక అయింది దాని సందర్భంగా ఈ సంవత్సరం క్రికెట్ సీజన్లో 16, 19,23, సినియర్స్ %%20, వన్డే , మల్టీ డేస్ మ్యాచ్ లు, ఉమెన్స్ అండర్ 19, సినియర్స్ లో మన జిల్లా క్రికెటర్ లు మంచి స్కోరులు కొట్టి అండర్ 16,అండర్ 19 కి ఇద్దరూ ,అండర్ 23కి ఒకరు ,ఇద్దరూ స్టాండ్ బై కింద రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపిక అయ్యారు వారికి అభినందనలు తెలియజేశారు. రాబోయే కాలంలో ప్రతి ఏజ్ గ్రూపు వారికి 20 ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించాలని అలాగే అన్ని వయస్సు వారికి డ్రస్ లు ఇవ్వాలని ఒక్క ప్రణాళికలు జిల్లా కార్యదర్శి కారసాల నాగేశ్వరరావు అలాగే జిల్లా అసోసియేషన్ రూపొందిస్తున్నాం. జిల్లా సబ్ సెంటర్స్ పర్చూరు, మార్కాపురం, ఒంగోలు నగరంలో సబ్ సెంటర్స్ ప్రస్తుతం ఉన్నాయి రాబోయే కాలంలో గిద్దలూరు, చీరాల, కందుకూరు, కనిగిరి సబ్ సెంటర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నాలుగో తేదీ నుంచి కడప జిల్లాలో జరిగే అండర్ 14లో క్రికెట్ క్రీడాకారులు మంచి నైపుణ్యం ప్రదర్శన నిర్వహించలని ఆసిస్తున్నా.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు కొల్లా మధు, సాయి కృష్ణా, ఏసిఏ కోచ్ లు సుధాకర్, చంద్రశేఖర్ గ్రౌండ్ మెన్ అజేయ్, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపాల్ కమిషనర్ కే అనూష



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణం పొట్టి శ్రీరాములు బజార్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహమునకు కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూష చేతుల మీదుగా పూలమాల వేసిన నివాళర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్రం కోసం శాంతి, అహింస మార్గాలను ఆయుధంలా మార్చుకొని పోరాడిన గొప్ప వ్యక్తిఅని తెలిపారు.ప్రతి ఒక్కరు గాంధీజీ స్ఫూర్తి తో ముందు నడవాలని ఆమె తెలియజేశారు.అనంతరం పట్టణం నాయుకులు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో నగర ఆర్యవైశ్య టిడిపి నాయకులు బిజెపి పార్టీకి కార్యకర్తల పట్టణ టిడిపి నాయకులు నల్లమల్లి వెంకటేశ్వర్లు పబ్బిశెట్టి వరదరాజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్ముని జయంతి వేడుకలు....

### ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఈరోజు 87 వార్డు పరిధిలో వడ్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ గారు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ముందుగా మహాత్మా గాంధీజి చత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ పోరాటంలో సత్యం, అహింసలనే ఆయుధాలుగా మలుచుకొని స్వతంత్ర సాధనలో ఆయన సేవలు మరువలేనివని. అందుకే ప్రతి ఏటా ఆయన జన్మదినాన్ని



పురస్కరించుకొని అహింసా దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రతి ఒక్కరూ ఆయన సిద్ధాంతాలను తప్పక పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, బిజెపి అధ్యక్షులు లక్కరాజు సోమరాజు,సెక్రెటరీ సత్తిబాబు, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు,పావడ రమణమూర్తి, ఆనంద్ కుమార్,గెద్దాడ రాంబాబు ,బొడ్డా సన్యాసి,కనక సత్యం,భాగ్య లక్ష్మి,కిరణ్ కుమార్,దాలయ్య, ఆదినారాయణ,ఏటీయన్ మూర్తి,దేమ్ముళ్లు ,కళ్యాణ్ చక్రవర్తి,బొట్టా రవి,దినేష్ వీహార్ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై అంతరాలయ దర్శనాలు రద్దు



విజయవాడ: (శుభోదయం న్యూస్) : విజయవాడ ఇంద్రకీలాద్రిపై గురువారం నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభించారు . ఆలయ ఈవో కె, ఎస్, రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ముగిసే వరకు అంతరాలయ దర్శనాలు రద్దు చేశామన్నారు. ఉత్సవాలకు 15 లక్షల మంది వరకు వస్తారని అంచిన వేశామన్నారు. శరన్నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం 9 గంటలకు చండి యాగం నిర్వహిస్తామన్నారు.

## ఇబ్రహీంపట్నం పెర్రి వద్ద గల రామాలయంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు



విజయవాడ: (శుభోదయం న్యూస్) : బుధవారం నాడు ఉదయం కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద గల రామాలయం లో మహాత్మ గాంధీ 155వ జయంతి,మరియు లాల్ బహదురు శాస్త్రి 120 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఘనంగా నివాళ్ళు అర్పించటం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యంగా వరద బాధితులకు సక్షం దివ్యా%శీ%గులకోసం పనిచేసే సంస్థ) మరియు భారతియజనత పార్టీ తరపున 20 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో సక్షం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ వి స్ మూర్తి, రాష్ట్ర సెక్రెటరీ విజయ రామారావు, గుంటూరు జిల్లా ఆఫీసు ఇన్చార్జి వీరాంజనేయులు, భారతియజనత పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్, ఆర్ ఎస్ ఎస్ మైలవరం ఇన్చార్జి సూరజ్,మున్సిపాలిటీ అధ్యక్షులు చల్లా ఆంజనేయులు,కరుకుమల్లి సత్యవతి,కృష్ణం రాజు,రాయపూడి వెంకటరావు,బుల్లిపాము, ఉండి నాగేశ్వరావు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి అందరూ పాటుపడాలి : బెల్లం జయంత్ బాబు




టంగుటూరు, (శుభోదయం న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు గుర్తింపు, ప్రణాళిక ప్రక్రియ 2025 – 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ సభ టంగుటూరు పంచాయతీ ఆవరణంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీసర్పంచ్, ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంత్ బాబుతో పాటు పలువురు ముందుగా మహాత్మ గాంధీ



జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తనంతరం జరిగిన కార్యక్రమంలో జయంత్ బాబు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గత వైభవాన్ని తీసుకొచ్చేందుకు అభివృద్ధి వైపు పయనిధమన్నారు. ఎవరి మీద తమకు వ్యతిరేకత లేదని, అందరూ గ్రామాభివృద్దిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా సంపద సృష్టిని అభివృద్ధి పరచి, వలసల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏపీవో సుభాషిని మాట్లాడుతూ భూమి నీరు చెట్టు లను సంరక్షించడం ద్వారా మానవాళి మనుగడకు అవి ఎలా దోహదపడతాయి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మక్కిన కోటేశ్వరరావు, అనిల్ కుమార్, దయానందం, సుధాకర్ మహిళా నాయకురాలు తోకల భారతి, ఈసీఎల్ దిలీప్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు మరియు పంచాయతీ ఇంచార్జ్ గోవిందు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



సిద్ధవటం, అక్టోబర్ 2 (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా తాసిల్దార్ ముర్షాద్వలి, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎందరో త్యాగమూర్తుల ప్రభావం వల్ల, భారతదేశంలో ఉన్న ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉన్నారని బ్రిటిష్ కాలంలో గాంధీజీ చేసిన కృషి ప్రతి ఒక్క రికి ఆదర్శంగా తీసుకొని గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని గ్రామ గ్రామాన విస్తరించే విధంగా చూసే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ అనురాధ, వీఆర్వోలు ఏ ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట దిక్సూచి గాంధీజీ



రెంటచింతల(శుభోదయం న్యూస్): సత్యం, సామరస్యం, సమానత్వం సిద్ధాంతాలతోనే జీవితాన్ని గడిపిన మహాత్మా గాంధీ జీవితం, ఆయన ఆదర్శాలు అందరికీ స్ఫూర్తియని మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఏచూరి వెంకట సైదయ్య అన్నారు. గాంధీజీ 155 వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన రెండు చింతల లోని రామాలయం సెంటర్లో నిర్వహించిన వేడుకల్లో పలువురు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పోషించిన అనివార్యమైన పాత్ర కారణంగా నేటి కాలం వరకు జాతిని ఉత్తేజపరిచే ఆయన సిద్ధాంతాలు ఆదర్శాలను నేడు స్మరించుకోవడం బాధ్యత అన్నారు. అహింసా మార్గంలో నడిచి విజయం సాధించవచ్చని నిరూపించి ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చి స్వాతంత్ర్య పోరాట దిక్సూచియైన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంకట సైదయ్య దంపతులు రోగులకు ఉపయోగపడే దుప్పట్లు, దిండ్లు వితరణ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నేత కర్నాటి కోటయ్య, నారాయణపురం శ్రీనివాసరావు, యశోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.కాగా గాంధీ జయంతి పురస్కరించుకుని రెంటచింతలలో జరిగిన సేవా స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్లూపీసీ షెడ్ ను టీడీపీ నేతలు సుమంత్ రెడ్డి,రామకృష్ణ, రాజ్ కుమార్ తదితరులు ప్రారంభించారు.పశర్లపాడు గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మహాత్ముని విగ్రహానికి గుండా రామ్మూర్తి, నరసింహారావు, రామకృష్ణ, గ్రామ పెద్దలు నల్లబిరుదు నరసింహారావు, కావూరి నాగయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## లియో క్లబ్ విజన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు....



యాడికి (శుభోదయం న్యూస్) : పట్టణ కేంద్రంలోని స్థానిక విజన్ హైస్కూల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ మరియు స్వాతంత్ర సమర యోధులు,మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకుని "లియో క్లబ్ ఆఫ్ యాడికి,విజన్ విద్యా సంస్థల" ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర పూల మాల సమర్పించి మహాత్మా గాంధీజీ కి జై, లాల్ బహదూర్ శాస్త్రి కి జై అంటూ నినదించారు.వారి జీవిత చరిత్రల



గురించి విద్యార్థులకు వివరించారు.శాస్త్రి గారు గాంధీజీ నుండి " కఠోర శ్రమ ప్రార్థనతో సమానం" అని కావున కష్టపడితే అన్ని సాధ్యమేనని నిరూపించారు. అలాగే గాంధీ అవలంభించిన సత్యం , అహింస మార్గాలను ఎంచుకొని జీవితంలో ముందుకెళ్లాలని, శాస్త్రి గారు రైల్వే మంత్రి గా తన హయాంలో జరిగిన ప్రమాదానికి భాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి అని అలాగే "జై జవాన్ జై కిసాన్" అనే నినాదంతో సైనికులకు, రైతులకు అండగా నిలిచి అందరిలోను వారి గొప్పతనాన్ని వివరించిన మహోన్నత వ్యక్తి అని లియో విశ్వం తెలిపారు.ఈ కార్యక్రమంలో లియో క్లబ్ సభ్యులు రాజ బాబు, తిరుమలేశు,కుమారస్వామి,యువరాజ్,అలాగే విజన్ బృందం అమర్,కొత్త రాయుడు,శేఖర్,శ్రీనివాస్,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధవటం పెన్నానదిలో ఆరేండ్ల బాలుడు గల్లంతు



సిద్ధవటం, అక్టోబర్ 2 (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని పెన్నా నదిలో బుధవారం పుల్లంపేట గ్రామానికి సంబంధించిన ఇస్మాయిల్ ఆరు సంవత్సరములు అనే బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతై మునిగి మృతి చెందాడు తన బంధువులతో కలిసి విహారయాత్రకు వచ్చి ఇస్మాయిల్ ప్రమాదవశాత్తు నీటిలో ఆడుకొనుచుండగా మునిగిపోయి గల్లంతయ్యాడు ఒంటిమిట్ట సీఐ కృష్ణ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని హుటాహుటిన గజ ఈతగాళ్లను పిలిపించి వారి సహాయంతో బాలుడిని వారి జాలరులతో బయటికి తీశారు అనంతరం సిద్ధవటం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## ఈనెల 5న దామచర్ల సత్య ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య నూతనంగా మారి టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో, ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా ఈనెల 5వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు, మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ హాల్లో దామచర్ల సత్య ప్రమాణ స్వీకారం చేస్తారని, పార్టీ శ్రేణులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. కనుక కొండపి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పేర్కొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో మానసా దేవి అమ్మవారు నేటి నుంచి మానసా దేవి దసరా మహోత్సవాలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో గురువారం నుంచి మానసా దేవి దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. గురువారం అమ్మవారిని శైలపుత్రి అలంకారంలో, శుక్రవారం బ్రహ్మచారిని అలంకారంలో, శనివారం చంద్ర గంట అలంకారంలో, ఆదివారం కోష్మాండదుర్గ అలంకారంలో, సోమవారం స్కందమాత అలంకారంలో, మంగళవారం కాత్యాయని అలంకారంలో, బుధవారం కాలరాత్రి అలంకారంలో, గురువారం మహాగౌరీ అలంకారంలో, శుక్రవారం సిద్ధిధాత్రి అలంకారంలో, శనివారం మానసా దేవి అలంకారంలో అమ్మవారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ దసరా మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలను పొందాలని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## చిన్నపవనిలో గాంధీజీకి ఘన నివాళులు



లింగసముద్రం, ( శుభోదయం న్యూస్): లింగసముద్రంమండలం లోని చినపవని గ్రామలోని గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ దామా సీతారామయ్య అధ్యక్షతన స్వచత హీ దివాష్ గ్రామ సభ నిర్వహించారు.ఎస్ డబ్ల్యుపిసి సెంటర్ ను ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు, సర్పంచ్ సీతారామయ్య, అధికారులు ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు. ఈఓపిఆర్డి వి. రామసుబ్బారావు,ఎపిఓ సమీర్ బాషా.టిఏ.మహేంద్ర టిడిపి నాయకులు మనోహర్ .ప్రజలు పాల్గొన్నారు.

## లింగసముద్రంలోని వైస్సార్ పార్టీ కార్యక్రమంలో గాంధీ జయంతి వేడుకలు



లింగసముద్రం, (శుభోదయం న్యూస్ ): లింగసముద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధతే ప్రకాశం ఖ్యాతి




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): యాజమాన్యం,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు సంయుక్తంగా ప్రణాళిక బద్దంగా చేస్తున్న కార్యచరణ వల్లనే ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్రస్థాయిలో గణతికెక్కిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో ప్రకాశం యాజమాన్యం రాజీలేని ధోరణితో ఉండడం విశేషం. అన్ని డిపార్ట్ మెంట్ ల ప్రయోగశాలల పరిపూర్ణత, నిర్వహణలో ఆయా శాఖలకు అందిస్తున్న సహకారం ఎనలేనిదని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. నగదు బహుమతి:– కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సకల రంగాల ప్రవీణులు ప్రకాశం విద్యార్థులని అభివర్ణించారు. సాంకేతిక విద్యార్థుల భవితకు "సి"లాంగ్వేజ్ బంగారు బాటలు వేస్తుందన్న విషయం ఫస్ట్ ఇయర్ లోనే గ్రహించాలన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు టెక్నికల్ క్లబ్ ద్వారా "సి" ప్రోగ్రామింగ్ లో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ బ్యాచ్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఒక ప్రణాళికను రూపొందించామన్నారు. ప్రతి సెమిస్టర్ లో "సి" స్కిల్ పై ప్రముఖ సంస్థలతో ఆన్ లైన్ పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభావంతులకు లక్ష రూపాయల నగదు బహుమతిని కాలేజీ అందిస్తుందని రామయ్య వెల్లడించారు. ఈ పోటీలకనుగుణంగా నిత్యం ప్రాక్టీస్ చేసుకునేందుకు నిపుణులతో కూడిన ల్యాబ్ ను అందుబాటులో ఉంచుతామని అభయమిచ్చారు "సి" ఆధారిత ఉద్యోగుల కోసం పలు కార్పొరేట్ కంపెనీలు ప్రకాశం వైపు చూడాలన్నారు. "సీ" లాంగ్వేజ్ తో పాటు పైథాన్, జావా, తదితర లాంగ్వేగిలలో నైపుణ్యం పెంచేందుకు "కోడింగ్" క్లబ్ ను బలోపేతం చేస్తున్నామని సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ క్లబ్ లో సభ్యత్వం ఉచితమని, అయితే రెగ్యులారిటీకి ప్రాధాన్యం ఉంటుందన్నారు. కాలేజీ లక్ష్యాల కనుగుణంగా నడుచుకునే ప్రతి విద్యార్థి ఉద్యోగ పత్రంతో వెళ్లేందుకు ఇది ఉపయోగపడుతుందని విజయ్ పేర్కొన్నారు. అకడమిక్స్,క్రీడలు, కల్చర్ లాంటివన్నీ ఉన్న ప్రకాశం లాంటి కాలేజీలను ఎంచుకుని అడ్మిషన్ పొందాలని హితవు చెప్పారు. శ్రీమతి విజయ ఇంద్రా దేవి మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధమైన కోలాటం,భరతనాట్యం లాంటి కళా ప్రదర్శనలతో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు అందరినీ ఎంతో ఆకట్టుకున్నారని ప్రశంసించారు. 24 గంటలు అధ్యాపకులు, యాజమాన్యం విద్యార్థులకు అందుబాటులో ఉండటం ప్రకాశం ప్రత్యేకంగా ఇంద్రాదేవి పేర్కొన్నారు.

**సాంప్రదాయ స్వాగతం:-**




సినిమా పాటలకు అనుగుణంగా నృత్యాలు చేయడం కాకుండా సాంప్రదాయాన్ని నృత్యాలతో ఫ్రెషర్స్ డే ని విద్యార్థులు అలరించారు. యాజమాన్య ప్రతినిధులను, ప్రిన్సిపాల్ తదితర అధికారులను బాణాసంచా పేలుస్తూ, పూల జల్లులతో వేదిక వద్దకు తీసుకువెళ్లారు. సి.ఎస్.ఈ బ్రాంచ్ విద్యార్థిని యన్.రిషిత గణనాయక– గణ దైవకాయ పాటతో స్వాగతం పలికారు, సి.ఎస్.ఈ సైబర్ విద్యార్థిని చందన ప్రాణ నాయక పాటకు సాంప్రదాయ నృత్యంతో సభికులను అలరించారు.సి.ఎస్.ఈ ఎ ఐవిద్యార్థిని ప్రవళిక సాంప్రదాయ నృత్యంతో విద్యార్థులను కేరింతలు కొట్టించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు యష్మిత, భార్గవి బృందాలు ఎవరింటి ఆడబిడ్డ, ఒసేయ్ రాములమ్మ పాటలకు కోలాటం ఆడారు. లక్ష్మీ దివ్య నన్నారే నన్నారే సినిమా పాటకు చేసిన డ్యాన్సు అందరినీ ఆకట్టుకుంది. ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా పరిశోధనకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. కాలేజీ యాజమాన్యం పరిశోధనాత్మకాంశాలపై దృష్టిని పెంచేందుకు మౌలిక వసతులను పెంచడంతో పాటు బోధకులకు కూడా నిష్ణాతులైన వారిని నియమిస్తుందన్నారు. సామాజిక బాధ్యతతో కూడిన పరిశోధనలపై దృష్టి పెట్టి ప్రజోపయోగంగా ఇంజనీరింగ్ డిగ్రీని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యను పటిష్టపరిచేందుకు కరస్పాండెంట్ రామయ్య చేస్తున్న సేవలను కొనియాడుతూ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి %ూణ% డాక్టర్ సూరియా, డాక్టర్ శైలేష్, జి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాలేజీ అకడమిక్ ఇన్ చార్జి ఎస్. ఎన్.మీరావలి, ఆషాజ్యోతి, సులోచన, బాల బ్రహ్మచారి, ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీనివాస్, మధు, రజాక్, శైలజ, సుధారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# జి.వి.ఎస్.యం. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఉలవపాడు నందు చరిత్ర విభాగం ఆద్వర్యంలో మహాత్మాగాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల జయంతి ఉత్సవ వేడుకలను ఘనముగా జరపబడినవి. ఈ సమావేశములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యల్. సుధారాణి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య



ఉద్యమములో శాంతి, అహింస మరియు సత్యాగ్రహం నిర్వహించి భారత దేశానికీ స్వాతంత్ర్యము సంపాదించి, 'జాతిపిత'గా మహాత్మాగాంధీజీ కీర్తిఘడించెనని. ఆ కోవలోనే లాల్ బహుదూర్ శాస్త్రి 'జై జవాన్ జై కిసాన్' నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపేనని ఉపన్యసించెను. చరిత్ర విభాగాధిపతి సిహెచ్. వెంకటేస్వర్లు మాట్లాడుతూ గాంధీజీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గార్లు స్వాతంత్రోద్యమ స్పూర్తిని నింపి, నేటితరాల వారు వారిని స్మరిస్తూ, ఆదర్శవంతముగా తీసుకోవాలనిరి. ఈ కార్యక్రమములో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనిరి.

## అపుష్మ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రీ సాయి స్కూల్ ఉపాధ్యాయిని గంధం శెట్టి సౌందర్య



సిద్ధవటం, అక్టోబర్ 2 (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని సిద్ధవటం శ్రీ సాయి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గంధం శెట్టి సౌందర్యకు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కడప జిల్లా ఆధ్వర్యంలో కడప జిల్లా పరిషత్ సభ ప్రాంగణంలో బుధవారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో సిద్ధవటం శ్రీ సాయి పాఠశాల ఉపాధ్యాయిని సౌందర్య కు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ రామచంద్రారెడ్డి గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ రేవతి దేవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నాయకులు స్వర్గీయ యానాదయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన - మంత్రి డోల!



శుభోదయం న్యూస్ టంగుటూరు తేదీ: 2-10-24 (బుధవారం) :- మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మక్కిన వెంకట్రావు తండ్రి స్వర్గీయ యానాదయ్య పార్థివ దేహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు కొండేపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు బుధవారం సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు సోమశేఖర్ రెడ్డి మృతి



తుగ్గలి, అక్టోబర్ 2 (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోనే బోల్లవానిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సోమశేఖర్ రెడ్డి(73) బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి ఏఎస్ కాలేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పత్తికొండ నుండి స్వగ్రామమైన బోలవానపల్లికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సోమశేఖర్ రెడ్డిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు .ఈయన మృతి పట్ల పలువురు టిడిపి నాయకులు సంతాపం తెలిపారు.

## రాంకొండలో గ్రామసభ నిర్వహించిన ప్రజా ప్రతినిధులు



తుగ్గలి, అక్టోబర్ 02 (శుభోదయం న్యూస్ ):తుగ్గలి మండలం పరిధిలోని రాంకొండ గ్రామంలోని గ్రామ సచివాలయం లో గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారులు పాటిల్ సుధాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు, డాక్టర్ చంద్రన్న ల ఆధ్వర్యంలో సచివాలయం సచివాలయం అధికారుల నేత్రుత్వంలో జాతీయ ఉపాధి హామీ పతకం లోని భాగంగా టెక్నీకల్ అసిస్టెంట్ జయరాం అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. అనంతరం భారత జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ వారిపై దేశ ప్రజలు ప్రజా వ్యతిరేక తిరుగుబాటుతో అహింస పద్దతిలో మార్గంలో తిరుగుబాటు చేస్తున్న తరుణంలో జాతి పిత మహాత్మ గాంధీ ధర్నాలు రాస్తారోకోలు ద్వారా మనం ఏది సాధించలేమని శాంతి యుతంగా మౌన పోరాటం చేసి మన దేశాన్ని కాపాడుకోవచ్చని తెలిపిన మహానుభావుడు గాంధీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఉన్న మురుగు కాలువను స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా జేసిబి సహాయంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ రవికుమార్. విలేజ్ సర్వేయర్ శివుడు నాయక్. వెల్ఫేర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి. ఏ ఎన్ ఎం విశాలాక్షి. ఆశా వర్కర్లు జమున. నిర్మల మరియు చాణిక్య. నాగరాజు. లోకేష్. హెచ్. నాగరాజు. మోహన్. అనిల్. అనిత్. చక్రవర్తి. వెంకటేష్. తేజ. తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గాంధీ జయంతి వేడుకలు

### హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్.....



తుగ్గలి, అక్టోబర్ 02(శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామంలో స్థానికంగా ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో భారత జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మిద్దే రవి కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో పాల్గొన్న ఎందరో మహానుభావులు వారిలో ప్రముఖులు మన జాతి పిత మహాత్మ గాంధీ అని ఆయన అలవరచుకున్న శాంతి అహింస మార్గాలే ఆయనను అత్యున్నత స్థానములో ఉండేలా చేశాయని తెలియజేస్తూ రేపటి భావి భారత తరానికి కాబోయే పౌరులు విద్యార్థులు మీరు కూడా మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ఎల్లప్పుడూ సత్యం ధర్మం న్యాయం అహింసా పద్ధతులను ఎంచుకుని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హాస్టల్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి టీడీపీ నాయకులు..



తుగ్గలి, అక్టోబర్ 02 (శుభోదయం న్యూస్ ):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి. రెవెన్యూ శాఖా మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకులు పెద్దాయన పత్తికొండ నియోజకవర్గం ప్రస్తుత శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ తండ్రి అయినటువంటి,కేయి క్రిష్ణ మూర్తి అక్టోబర్ 02 వ తేదీన జన్మదిన సందర్భంగా కృష్ణగిరి మండలం కంబాల పాడు గ్రామంలో ఆయన స్వగృహం లో పెద్దాయనకు శాలువ కప్పి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు రాంపల్లి ఆర్ తిరుపాల్ నాయుడు. ఉపాధ్యక్షులు రాంపురం కొట్టాల వెంకట రాముడు చౌదరి. బొంది మడుడుగుల సర్పంచ్ సలహా దారులు ఎస్ ప్రతాప్ యాదవ్. ఎద్దుల దొడ్డి శ్రీనివాస్ గౌడ్. జొన్నగిరి క్రిష్ణ. రాంపల్లి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతికి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన మున్సిపల్ కమిషనర్

**కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):అక్టోబర్ 2న గాంధీ**



**జయంతిని పురస్కరించుకొని కందుకూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ కే అనూష సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్య విషయంలో పారిశుద్ధ్య కార్మికులు**



**ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారిని సన్మానించుకోవడం మన కర్తవ్యం అని ఆమె అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాకుమాని రవణమ్మ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల పట్ల మున్సిపల్ కమిషనర్ చూపిస్తున్న ప్రేమ, ఆదరణకు మేము ఎప్పుడు బాధ్యులమై ఉంటామని ఆమె అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఆమడ దూరంలో ఉంటే అధికారులను ఎంతోమందిని చూశామని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి వారిని అక్కున చేర్చుకున్న అధికారులలో కే.అనూష ముందంజలో ఉంటుందని ఆమె అన్నారు. మున్సిపల్ కమిషనర్ సన్మానించిన వారిలో పులి నాగేశ్వరరావు, ఏలూరి మాలకొండయ్య, ఎరుసు రాజు, మానికల అంకమ్మ రావు, పొట్లూరి నాగయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ రాము, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.**

# కందుకూరు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ మరియు వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణములో ఉన్న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహం మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు. దేశం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అని, అటువంటి మహనీయులను మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో.....ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు(ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ క్రిష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, ఆర్యవైశ్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రక్షణకు నేతన్నలు సంఘటితం కావాలి



భట్టిప్రోలు, (శుభోదయం న్యూస్): స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియు)జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత బూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ, సత్యనారాయణ లు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి, స్వదేశీ వస్త్రాలను ధరించండి అని మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది చేనేత కార్మికులు రోడ్లపైకి వచ్చి మహెూత్సవమైన పోరాటాన్ని నిర్వహించిన ఘనత నేతన్నదన్నారు. అలాంటి నేతన్న పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న వ్యతిరేక విధానాల కారణంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోతుందని,దీంతో ఉపాధి కరువై అప్పుల ఊబిలో కూరుకు పోతున్న నేతన్నలు, ఆకలి చావులకు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 11 రకాల వస్త్రాలను చేనేతకు కేటాయిస్తూ రూపొందించిన రిజర్వేషన్ చట్టం అమలు కు నోచుకోకపోవడంతో, పవర్ లూమ్ మగ్గాలపై,వస్త్రాలను ఇస్తాను సారంగా తయారు చేస్తున్నప్పటికీ అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత జీఎస్టీ పేరుతో చేనేత పై వివిధ రూపాల్లో 46 శాతం పన్ను విధించి చేనేతను మరింత సంక్షోభానికి గురి చేశారని బాలాజీ, సత్యనారాయణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని,11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, చేనేతకు శాశ్వత రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు,కే. వీరమోహనరావు, కార్మికులు పార్థసారథి, అడిగోపుల ప్రసాదు, జె.నాగభూషణం, ఆకురాతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నాగమల్లేశ్వరరావు, వీరమోహనరావులు చిలపల దండలు వేసి జోహార్లు అర్పించారు.

## అద్దేపల్లి లో జాతిపిత మహాత్మగాంధీ జయంతి



భట్టిప్రోలు, (శుభోదయం న్యూస్): మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా అద్దేపల్లి రామనామ క్షేత్రం వద్ద ఉన్న గాంధీజి విగ్రహానికి పలువురు ఖద్దరు మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ పాత్రను బాల,బాలికలకు, పాల్గొన్న గ్రామప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి. శ్రీనివాసరావు,మద్ధుల వెంకటేశ్వరరావు, చీదేళ్ళ రాజేష్,అద్దేపల్లి శ్రీనివాసరావు, కాలేపల్లి శ్రీనివాసరావు,మద్దు ల గోవిందరాజులు,పసుపులేటి శివరామప్రసాదు,కొన్నిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిక్రీడలకు ఆర్ సియం విద్యార్థులఎంపిక



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : స్కూలుగేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలోపోటీపడేందుకు తమ పాఠశాలవిద్యార్థులు పీట్లసుమంత్ , పీట్లప్రణీత ఎంపికైనట్లు బోగోలురోమన్ క్యాథలిక్ మిషన్ పాఠశాలవ్యవహారకర్త సిస్టర్ ఆంటోనేట్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గీతాకుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు స్టీవెన్ మార్క్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి చదువుతున్న సుమంత్ ఫుట్బాల్ మరియు జిమ్నాస్టిక్ క్రీడలకు ఎంపిక కాగా 8వ తరగతి చదువుతున్న ప్రణీత కోకోకు ఎంపికయ్యారన్నారు. క్రీడలలో మరింత రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.

## పదవి స్వీకార మహెూత్సవానికి తరలి రండి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి

కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా 4వ తేదీ శుక్రవారం బాధ్యతలు స్వీకరిస్తున్న స్నేహశీలి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరిస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి శుక్రవారం రోజు జరగబోయే పదవి బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, వైయస్సార్ పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి అభిమానులు, జెడ్పిటిసిలు,ఎంపీటీసీలు, సర్పంచులు బూతు లెవెల్ లీడర్స్ ద్వితీయ శ్రేణి నాయకులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి కోరారు.

## వివేకానంద పబ్లిక్ స్కూల్లో దసరా మహోత్సవం



పిడుగురాళ్ళ, (శుభోదయం న్యూస్): విద్యార్థులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందటానికి వివేకానంద పబ్లిక్ స్కూల్ బాటలు వేస్తుందని పిడుగురాళ్ళ మున్సిపాలిటీ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు.వివరాల ప్రకారంపల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్నంలో వివేకానంద పబ్లిక్ స్కూల్లో భారత జాతిపిత మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి మరియు విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, విశిష్ట



అతిథిగా అతిథులుగా వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ కాకుమాను రామారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు పాందురంగ శ్రీనివాసరావు, దీనమ్మ అండర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ గరికిపాటి శంకర్రావు హాజరయ్యారు.ముందుగా లక్ష్మీదేవి చిత్ర పటానికి పూజలు నిర్వహించి,అనంతరం మహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాస్టర్ దంపతులు ఆధ్వర్యంలో నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవం సందర్భంగా బతుకమ్మను పెట్టి విద్యార్థులు కోలాటం నిర్వహించారు.మహాభారతం, రామాయణంలోని వివిధ పాత్రల్లో చిన్నారులు వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నారు. విద్యార్థులు వేసిన స్క్రిప్టులు,నాట్యాలు, భక్తి గీతాలు,చూపరులను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు తెలుగు, ఆంగ్ల భాషలో మాట్లాడిన తీరు అద్భుతంగా ఉన్నది. చిన్ననాటి నుండి విద్యార్థులకు భారతీయుల సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా వక్తలు అన్నారు. దసరా అంటేనే నవరాత్రులని, వివేకానంద పాఠశాలలో విజయదశమి సంబరాలతో దసరా ప్రారంభమైందని డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు జూలకంటి సుబ్రహ్మణ్యం,వంకాయల గోపి ,ఆలా సాంబశివరావు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం వద్దు మంచినీళ్లు కావాలి

## గాంధీ జయంతి రోజున ఐద్వా ఆధ్వర్యంలో మహిళల నిరసన



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): మద్యం నూతన పాలసీని వ్యక్రేకిస్తూ కనిగిరి పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు బుధవారం సాయంత్రం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. మద్యం వద్దు మంచినీళ్లు కావాలి అంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఐద్వా నాయకురాలు ఎస్ కే బషీర, ప్రసన్నలు మాట్లాడుతూ గత ప్రభుత్వం మద్యం విక్రయాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడగా ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ నూతన మద్యం పాలసీ విధానాన్ని తీసుకురావడం దారుణం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలన వంద రోజులు దాటిన ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజల జీవనం మారిందని అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శాంత కుమారి, రత్తమ్మ, ఎలీషమ్మ, వెంకటమ్మ, లాల్ బి, రమణమ్మ, ఆదిలక్ష్మి, పొట్టెమ్మ, సిఐటియు జిల్లా నాయకులు పి సి కేశవరావు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, సిఐటియు నాయకులు ఏడుకొండలు, పిచ్చయ్య, టోపీవలి , జి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ రైల్వే పాసులు మంజూరు మంజూరుకు ఏపీయూడబ్ల్యూజే వినతి



బుచ్చయ్యపేట, (శుభోదయం న్యూస్): అక్రిడేషన్ కలిగిన పాత్రికేయులందరికీ రైల్వే రాయితీ పాస్ లు మంజూరు చేయాలని రైల్వే బోర్డ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు విజ్ఞప్తి చేశారు.బుధవారం వడ్డాది విచ్చేసిన ఎంపీని ఏపీయూడబ్ల్యూజే మాడుగుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు శరగడం రామకోటి (ఐజేయు మెంబర్), బత్తుల వేణు,ఆది పొలిబాబు,వియ్యపు నాగరాజు తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు.గతంలో తమకు రైల్వే రాయితీ పాసులు ఉండేవని మళ్లీ పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతివేడుకలు



బుచ్చియ్యపేట, (శుభోదయం న్యూస్): బుచ్చయ్య పేట మండలం వడ్డాది బంగారు మెట్టలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి వైస్ ఎంపీపీ దొండ నారాయణమూర్తి చేతుల మీదుగా మహాత్మా గాంధీ గారికి పూలమాల వేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను /పాటించాలని ఆయన అడుగుజాడల్లో ఉన్నాదాలని అందరూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో బంగారు మెట్ట యూత్ ఎంపిటిసి సభ్యులు కోరుకొండ రమణ పాల సంఘం అధ్యక్షులు తాతయ్య బాబు పాఠశాల కమిటీ చైర్మన్ లు తురాయి మనోహర్ చింతల నాయుడు వంగల అప్పారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల శంకర్రావు సైపు రెడ్డి కొండబాబు తిప్పల నాగేశ్వరరావు చింతల నాగేష్ వార్డ్ మెంబర్ ఇంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## యాడికి కి చెందిన అధికారులకు స్వచ్ఛత హీ సేవ అవార్డులు



యాడికి (శుభోదయం న్యూస్) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు సెప్టెంబరు 17నుంచి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు జరిగాయి.రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లా కు మొదటి స్థానము వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రము లో వివిధ మండలము ల నుంచి మంచి ప్రతిభ కనబరిచిన అధికారుల కు సన్మానము చేశారు. అందులో భాగంగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రము లో యాడికి ఈవోఆర్డి వెంకటేశు, ఉపాధ్యాయుడు దూదేకుల రవీంద్ర కు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు ఎంపీలు అంబికా లక్ష్మి నారాయణ, పార్థసారథి,ఎమ్మెల్యే పరిటాల సునీత జెడ్పీ సీఈఓ ఒబులమ్మ తదితరుల సమక్షంలో సన్మానం నిర్వహించి ప్రశంసా పత్రాన్ని అందజేశారని తెలియజేశారు..

## పేకాట రాయుళ్లు అరెస్ట్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ ఖాజావలి , కనిగిరి ఎస్సై టి శ్రీరాం ఆధ్వర్యంలో బుధవారం తన సిబ్బందితో కనిగిరి మండలం లోని వాగుపల్లి గ్రామ సమీపంలో మధ్యాహ్నం సుమారు మూడున్నర గంటల ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదు మంది జూదరులను పట్టుకుని వారి నుండి పేక ముక్కలు, 2080 రూపాయల నగదు ను స్వాధీనం చేసుకొని తదుపరి వారిని స్టేషన్ కు తరలించారు. ఎస్ఐశ్రీరామ్ మాట్లాడుతూ కనిగిరి మండలంలోని గ్రామాల్లో పేకాట, కోడి పందాలు,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అటువంటి వారి వివరాలను కనిగిరి పోలీసు వారికి తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.

## భారత్‌లో మస్సే ఫెర్గూసన్ బ్రాండ్ మాదే.. అగ్కోకు వ్యతిరేకంగా టఫే దిక్కార ఫిటిషన్




చెన్నయ్ : అమెరికాకు చెందిన అగ్కో కార్పొరేషన్ చెన్నయ్ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందున ఆ సంస్థపై దిక్కార పిటీషన్ దాఖలు చేసినట్లు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫె) తెలిపింది.టఫే మాస్సే పెర్గూసన్ బ్రాండ్‌పై తమకే హక్కులు ఉన్నాయని ఇందులో పేర్కొంది. అగ్కోలో 2012లో కీలక వాటాను సొంతం చేసుకుని దాని ఏకైక పెద్ద వాటాదారుగా, దీర్ఘకాలిక పెట్టుబడిదారిగా మారినట్లు పేర్కొంది. 65 ఏళ్ల మాస్సే బలమైన ఆర్అండ్‌డి, 500 మోడల్స్ వాహనాలను కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఏడాదికి 1,80,000 ట్రాక్టర్లను తయారు చేస్తే.. అందులో 1 లక్ష మాస్సే ఫెర్గూసన్ ఉత్పత్తి చేస్తుందని.. 30 లక్షల మంది సంతృప్తికర ఖాతాదారులు తమకున్నట్లు తెలిపింది. 80 దేశాలకు ఎగుమతులను కలిగి ఉన్న టఫె, మాస్సేను వేరువేరుగా చూడలేమని పేర్కొంది.

## కొత్తగా 600 శాఖలు తెరుస్తాం : ఎస్‌బిఐ ఛైర్మన్ వెల్లడి




న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు.అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద నివాస టౌన్‌షిప్పుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్‌బిఐకి 22,542 శాఖలు, 65వేల ఎటిఎం కేంద్రాలు, 85వేల బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 137 శాఖలను తెరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 50 శాఖలను ఏర్పాటు చేసింది.ప్రస్తుతం 50 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ప్రతి భారతీయుడికి, కుటుంబానికి చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. వాటాదారుల దృష్టిలోనే కాకుండా ఎస్‌బిఐతో అనుబంధం కలిగిన వారందరిలోనూ అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నామన్నారు. డిపాజిట్ల సేకరణకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. డిపాజిట్లను ఆకర్షించేందుకు రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. తమకున్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో పెద్ద ఎత్తున డిపాజిట్లను సేకరించనున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరగడంతో పాటుగా వినియోగదారులు సైతం ఆర్థిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు.

## శరీరంలో ఈ మార్పులా.? వెంటనే అలర్ట్ అవ్వండి గుండె వైఫల్యం కావొచ్చు..



మారిన జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం కారణం ఏదైనా.. గుండె సంబంధిత సమస్యల బారిన పడుతోన్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.మరీ ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత గుండె పోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరిగింది. అప్పటి వరకు సంతోషంగా గడిపిన వారు కూడా ఉన్నపలంగా కుప్పకూలిపోతున్నారు. అయితే గుండె వైఫల్యాన్ని మన శరీరం ముందుగానే అలర్ట్ చేస్తుంది. కొన్ని ముందస్తు లక్షణాల ఆధారంగా గుండె వైఫల్యాన్ని అంచనా వేయొచ్చు. అలాంటి కొన్ని లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. గుండె ఆరోగ్యం ప్రమాదంలో ఉన్నట్లు తెలిపే మొదటి లక్షణం అలసట, బలహీనత. వినడానికి ఈ రెండు సాధారణ సమస్యల్లాగే కనిపించినా.. గుండె ఆరోగ్యాన్ని ఇది సూచిస్తుందని నిపుణులు అంటున్నారు. ఎలాంటి పని చేయకపోయినా నిత్యం అలసటగా ఉంటే మాత్రం గుండె ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని అర్థం చేసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక గుండె అనారోగ్యాన్ని ముందుగా తెలిపే మరో లక్షణం. కాళ్లు, మోకాళ్లు, చీలమండలంలో కనిపించే వాపు. అందుకే ఈ వాపును అస్సలు లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. గుండె బలహీనంగా మారిన సమయంలోనే ఇలాంటి లక్షణం కనిపిస్తుందని అంటున్నారు. గుండె కొట్టుకునే తీరులో మార్పులు కనిపించినా అలర్ట్ అవ్వాలని నిపుణులు చెబుతున్నారు. హార్ట్ బీట్ వేగంగా పెరగడం, గుండె కొట్టుకునే విధానంలో క్రమ రహితంగా ఉండడం కూడా గుండె వైఫల్యానికి ఒక లక్షణంగా చెప్పొచ్చని నిపుణులు అంటున్నారు. గుండె లయ తప్పుతుంటే వెంటనే అలర్ట్ అవ్వాలని చెబుతున్నారు. శ్వాస సంబంధిత సమస్యలు కూడా గుండె వైఫల్యానికి ముందస్తు లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. విపరీతమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండడం గురకగా ఉండడం వంటివి కూడా దీర్ఘకాలంలో గుండెపోటు వచ్చేందుకు కారణాలు మారుతుండొచ్చని నిపుణులు చెబుతున్నారు. పైన తెలిపిన లక్షణాల్లో ఏది దీర్ఘకాలంగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించి సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండె పోటున బారిన పడకుండా ఉండాలంటే మంచి జీవన విధానాన్ని అలవాటు చేసుకోవడంతో పాటు, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు కేవలం ఇంటర్నెట్ వేదికగా లభించిన సమాచారం మేరకు అందించినవి మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.

## సైబర్ క్రిమినల్స్ స్కెచ్, ఎంఆర్‌ఓను టార్గెట్ చేసి చివరికి ?



ఆంధ్రప్రదేశ్ లోని రెవెన్యూ శాఖ ఉద్యోగులను టార్గెట్ చేసుకున సైబర్ నేరస్తులు వారిని బెదిరించి నిలువు దోపిడీ చేస్తున్నారు. రెవెన్యూ శాఖ అధికారుల్ని బెదిరిస్తున్న నిందితులు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని వెలుగు చూడడం కలకలం రేపుతోంది.ఒక ఎంఆర్‌ఓకి ఫోన్ చేసిన నిందితులు నువ్వు అక్రమ ఆస్తులు సంపాదించావని, మేము అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే నీ పైన కేసులు నమోదు చేస్తామని బెదిరంచారు.కేసులు నమోదు అయితే నీ ఉద్యోగం పోతుందని ఎంఆర్‌ఓను బెదిరించారు. ఏసీబీ అధికారుల పేరుతో ఆ ఎంఆర్‌ఓను పరిచయం చేసుకున్న నిందితులు నువ్వు భారీ మొత్తంలో అక్రమ ఆస్తులు సంపాధించావని బెదిరించి ఆయన నుంచి లక్షలాది రూపాయలు వసూలు చెయ్యడంతో సాటి రెవెన్యూ శాఖ ఉద్యోగుల హడలిపోయారు. ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలోని చేజర్ల మండల ఎంఆర్‌ఓకి ఫోన్ చేసిన నిందితులు మేము ఏసీబీ అధికారులు అని పరిచయం చేసుకున్నారు.నువ్వు భారీ మొత్తంలో అక్రమాస్తులు సంపాధించావని, నీ అక్రమాస్తుల జాబితా మొత్తం మా దగ్గర ఉందని ఆయన్ను బెదిరించారు. నువ్వు వెంటనే మాకు రూ 5 లక్షలు డబ్బులు ఇవ్వకపోతే నీపైన కేసు నమోదు చేస్తామని, నీ ప్రభుత్వ ఉద్యోగం ఊడిపోతుందని బెదిరించారు. చివరికి నిందితులు రూ 3,50 లక్షలు తీసుకోవడానికి ఫైనల్ సెటిల్మెంట్ చేసుకున్నారు. హడలిపోయిన ఎంఆర్‌ఓ ఆయన బంధువులను సంప్రదించారు.తరువాత ఆ ఎంఆర్‌ఓ నిందితులు సూచించిన ఖాతాలోకి ఆయన బంధువుల అకౌంట్ల నుండి రూ 3.50 లక్షల పంపించాడు. ఆ తర్వాత ఎంఆర్‌ఓ ఊపిరి పీల్చుకున్నాడు. అయితే ఏసీబీ అధికారులు తనకు ఫోన్ చేయలేదని, తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన చేజర్ల ఎంఆర్‌ఓ సంగం సీఐ వేమారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఎంఆర్‌ఓ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు నకిలీ ఏసీబీ అధికారుల కోసం గాలిస్తున్నారు.చేజర్ల ఎంఆర్‌ఓ ను మోసం చేసి రూ 3.50 లక్షలు డబ్బులు వసూలు చేశారని తెలుసుకున్న రెవెన్యూ శాఖ అధికారులు హడలిపోయారని తెలిసింది. ఎవరైనా ఏసీబీ అధికారుల పేరుతో ఫోన్లు చేసినా, మిమ్మల్ని సంప్రదించినా వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు రెవెన్యూ శాఖ అదికారులు, ఉద్యోగాలకి సూచించారని సమాచారం.